


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 34 వెల : 4 శుక్రవారం 17 జనవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

## ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్

### సుప్రీంను ఆశ్రయించిన బీఆర్ఎస్

**న్యూఢిల్లీ,జనవరి16:** బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసిన 9 నెలలు అవుతున్నా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, డాక్టర్ సంజయ్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి 6 నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమిం చలేదని కోర్టుకు బీఆర్ఎస్ తెలిపింది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ ఎస్ పేర్కొంది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోర్టును బీఆర్ఎస్ కోరింది. పార్టీల ఫిర్యా దులపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో తీర్పు వచ్చిందని గుర్తు చేసింది. మేఘా చంద్ర కేసు తీర్పుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవట్లేదని బీఆర్ఎస్ తెలిపింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.



# కేంద్రకేబినేట్ కీలక నిర్ణయాలు

## ఇస్రో మూడో లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుకు ఆమోదం

**కేంద్రప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త**

**8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినేట్ నిర్ణయం**

**వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్**

**న్యూఢిల్లీ,జనవరి16:** పరిశోధన రంగంలో దూసుకుపోతున్న ఇస్రోకు కేంద్రం అండగా నిలచింది. ఆర్థికంగా మరిన్ని పరిశోధనలు చేసేందుకు నిధులు కేటాయించింది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మూడవ లాంచ్‌ప్యాడ్ ద్వారా నెక్ట్స్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్(ఎన్జీఎల్వీ)ను



ప్రయోగించనున్నారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగలవని ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఢిల్లీలో ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. నాలుగేళ్లలో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సుమారు 3985 కోట్ల ఖర్చుతో ఆ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. రోదసి ప్రయోగాలకు చెందిన మౌలిక సదుపాయాల కల్పనలో ఇదొక ముఖ్యమైన మైలురాయిగా మారనున్నట్లు ఆయన చెప్పారు. మొదటి, రెండవ లాంచ్‌ప్యాడ్లతో పోలిస్తే .. మూడవ లాంచ్‌ప్యాడ అధిక సామర్థ్యంతో ఉండనున్నట్లు చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

## మహాకుంభమేళాలలో భారీగా తరలివస్తున్న భక్తులు



**ప్రయాగ్‌రాజ్,జనవరి16:** భారీగా తరలి వస్తున్న భక్తులతో త్రివేణి సంగమంలో ఆధ్యాత్మిక శోభ కొనసాగుతోంది. భక్తుల భజనలు, హర్ హర్ మహాదేవ్ నామ స్మరణతో ప్రయాగ్‌రాజ్ మార్మోగుతోంది. మహాకుంభమేళాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యూపీ ప్రభుత్వం.. భక్తులకు ఎలా ంటి ఇబ్బందులు లేకుండా భారీ ఏర్పాట్లు చేసిం ది. ఈ సారి మహా కుంభమేళాకు 40కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తోంది.ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా మూడో రోజుకు చేరు కుంది. ఈ మహాకుంభమేళాకు తెల్లవారుజామునుంచే భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ భక్త జనసంద్రాన్ని తలపిస్తోంది. మహాకుంభమేళాకు నాలుగోరోజు కూడా భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. త్రివేణి సంగమంలో భక్తుల పుణ్యస్నానాలు కొనసాగుతున్నాయి. నదీమతల్లికి హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద మతపరమైన ఆధ్యాత్మిక పండుగ మహా కుంభ్ ఈసారి సంగం నగరం ప్రయాగ్‌రాజ్‌లో ఘనంగా నిర్వహిస్తున్నారు. లక్షలాది సంవత్సరాల క్రితం కుంభం నుండి జారిన అమృతాన్ని వెతుక్కుంటూ గంగా-యమునా, అదృశ్య సరస్వతి ఒడ్డుకు భక్తులు గుంపులు గుంపులుగా పెద్ద ఎత్తున తరలి వస్తారు.

# విదేశీ పర్యటనకు సీఎం రేవంత్‌రెడ్డి

## 19వ తేదీ వరకు పర్యటన



**హైదరాబాద్, జనవరి 16 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. ఆరు రోజులపాటు విదేశాల్లోనే ఉండనున్నారు. గురువారం రాత్రి ఢిల్లీ నుంచి బయల్దేరనున్న సీఎం రేవంత్ బృందం.. ముందుగా సింగపూర్‌కు చేరుకుం టుంది. మూడు రోజులపాటు అక్కడే ఉండనున్నారు. అనంతరం దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు జరుగనున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొంటారు. ఈ పర్యటనలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి వెంట ఉంటారు. గురువారం రాత్రి 10 గంటలకు ఢిల్లీ నుంచి బయలేదరనున్న ముఖ్యమంత్రి ముందుగా సింగపూర్‌కు చేరుకుంటారు. 17, 18, 19 తేదీల్లో అక్కడ పర్యటిస్తారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతారు. ఈ సందర్భంగా ప్రపంచంలో పేరొందిన సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ని సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి ఆ యూనివర్సిటీ ఎంచుకున్న కోర్సులు, అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేస్తారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకారం అందించేందుకు సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకుంటారు.

సింగపూర్‌లో రివర్ ఫ్రం ట్‌ను సందర్శిస్తారు. ప్రపంచ స్థాయిలో మూసీ పునరుజ్జీవనం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నందున అక్కడి రివర్ ఫ్రంట్ ఏరియా అభివృద్ధి చేసిన తీరుతెన్నులను పరిశీలిస్తారు.

### డాకింగ్ ప్రక్రియ

## విజయవంతం : ఇస్రో

**హైదరాబాద్, జనవరి 16 :** ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు గురువారం అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇవాళ ఇస్రో ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లను తీసుకువచ్చేందుకు ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ గురువారం ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది. డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు.




## అంతరిక్షంలో ఉపగ్రహాల అనుసంధానం

# అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

**ప్రక్రియను విజయవంతంచేసిన ఇస్రో**

**బెంగళూరు,జనవరి16:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో నూతన ఏడాది ప్రారంభంలోనే మరో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇటీవల నింగిలోకి పంపించిన రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసింది. ఈమేరకు స్పేడెక్స్ డాకింగ్ పక్రియ విజయవంతంగా పూర్తయినట్లు ఇస్రో గురువారం 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. గత డిసెంబరు 30న తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్‌సెంటర్ షార్‌లో నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్-సీ60 పీఎస్ఎల్‌వీ÷-లో జంట ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపింది. ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్‌వీ బయలుదేరిన 15.09 నిమిషాలకు స్పేడెక్స్-1బి, 15.12 నిమిషాలకు స్పేడెక్స్-1ఎ రాకెట్ నుంచి



విడిపోయాయి. ఆ తర్వాత వీటి డాకింగ్ కోసం మూడుసార్లు ప్రయత్నించగా.. పలు కారణాల వల్ల ఇది వాయిదా పడుతూ వచ్చింది. చివరకు గురువారం వీటి అనుసంధాన పక్రియను చేపట్టారు. ఈక్రమంలోనే రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 15 మీటర్ల నుంచి 3 మీటర్లకు తీసుకొచ్చారు.

అక్కడ ఉపగ్రహాలను హోల్డ్ చేసి డాకింగ్ ను మొదలుపెట్టారు. ఇది విజయవంతమైనట్లు ఇస్రో తమ పోస్ట్‌లో రాసుకొచ్చింది. దీనికోసం శ్రమించిన సాంకేతిక బృందానికి, యావత్ భారతీయులకు అభినందనలు తెలిపింది. ఇప్పటివరకు చైనా, రష్యా, అమెరికా మాత్రమే అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేస్తున్నాయి. తాజా ప్రయోగంతో ఈతరహా సాంకేతికతలో భారత్ కూడా వాటి సరసన చేరింది. దీనిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేశారు. 'అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలు, సాంకేతిక బృందానికి అభినందనలు. రాబోయే సంవత్సరాల్లో మన దేశ ప్రతిష్ఠాత్మక అంతరిక్ష ప్రయోగాలను ఇది కిలక మెట్టుగా నిలిచింది' అని ప్రధాని రాసుకొచ్చారు.

## నీట్ యూజీ పరీక్షలపై కీలక నిర్ణయం

### ఒకే రోజు.. ఒకే షిఫ్టులో పరీక్షల నిర్వహణ

**పెన్-పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటన**

**న్యూఢిల్లీ,జనవరి16:**దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ యూజీ పరీక్షలు నిర్వహణపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పెన్-పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దేశమంతా ఒకే రోజు.. ఒకే షిఫ్టులో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడి ంచింది. కేంద్ర విద్య, ఆరోగ్యశాఖల మధ్య సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం చివరకు ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపింది. 'నేషనల్ మెడికల్ కమిషన్ నిర్ణయం ప్రకారం.. నీట్ యూజీ పరీక్ష పెన్, పేపర్ పద్ధతిలో నిర్వహిస్తాం. ఒకేరోజు, ఒకే షిఫ్టులో ఈ పరీక్ష ఉంటుంది' అని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారి వెల్లడించారు. దేశంలో అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యే పరీక్షగా నీట్ యూజీ నిలుస్తోంది. 2024లో 24లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. జేఈఈ మెయిన్ తరహాలోనే ఈసారి (2025) కూడా నీట్ యూజీని ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని ఎన్‌టీఏ భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి.




## ఈడీ ముందుకు హాజరైన కేటీఆర్

### ఎసిబి అడిగిన ప్రశ్నలనే తిప్పి తిప్పి అడిగారు

**ఇడి ఇచారణ అనంతరం మీడియాతో కెటిఆర్**

**హైదరాబాద్,జనవరి16:**ఏసీబీ అధికారులు అడిగిన ప్రశ్నలనే.. తాజాగా ఈడీ అధికారులు తిప్పితిప్పి అడిగారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. దాదాపు 7గంటల పాటు ఈడీ విచారణ అనంతరం కార్యాలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉందని, న్యాయమే గెలుస్తుందని వ్యాఖ్యానిం చారు. తప్పు చేయ ంలేదు.. చేయబోను. తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ తెలిపారు. 'రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నాపై తప్పుడు కేసులు పెట్టారు. దర్యాప్తు సంస్థలు, విచారణ అధికారులపై ఉన్న గౌరవంతో ఏ తప్పు చేయకపోయినా ఏసీబీ, ఈడీ విచారణకు హాజ రయ్యా. రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలు తిప్పి తిప్పి అడిగారు. అన్నింటికీ సమాధానమిచ్చా. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తా.. ఎన్ని ప్రశ్నలు వేసినా సమాధానాలు చెబుతా.



**తెలంగాణ సాకారంలో జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయం**

## జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి

**న్యూఢిల్లీ,జనవరి16:** ప్రత్యేక తెలంగాణ కల సాకారంలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సాధారణ పల్లె నుంచి ఢిల్లీ దాకా సాగిన ఆయన ప్రస్థానంలో నైతిక విలువలకు కట్టుబడ్డారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో, పార్లమెంట్ ఉభయ సభల్లో బలమైన గళం వినిపించారని సీఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, బెల్లంపల్లి, పరిగి ఎంఎల్ఏలు గడ్డం వినోద్, రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాయకులు రోహిన్ రెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మహబూబాబాద్ జిల్లాలో దారుణం.. కోడలిని చంపి ఇంట్లోనే పూడ్చివేత



**మహబూబాబాద్ :** మూడు ముళ్ల బంధం ఒక్కటైన ఆ యువతి కోటి ఆశలతో అత్తగారింట అడుగు పెట్టింది. కలకాలం తోడుంటానని మనవాడిన భర్తే ఆమె పాలిట యముడయ్యాడు. అగ్ని సాక్షిగా చేసిన బాసలు మరిచి తల్లిదండ్రులతో కలిసి భార్యను కిరాతకంగా హతమార్చారు. ఇంట్లోనే పూడ్చి పెట్టారు. ఈ విషాదకర సంఘటన మహబూబాద్ హత్య చేసిన అనంతరం ఇంటికి తాళం వేసి భర్తతో పాటు అత్త, మామ, ఆడపడుచు పరారయ్యారు. స్థానికుల ఫిర్యాదుతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.. పాతిపెట్టిన చోట తవ్వగా వివాహిత మృతదేహం బయటపడింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పట్టపగలే రెచ్చిపోయిన దోపిడీ దొంగలు.. ఏటీఎం వాహనంపై దాడిచేసి నగదు లూటీ



**కర్ణాటక :**కర్ణాటక రాష్ట్రంలో పట్టపగలే దారి దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. ఏటీఎం డబ్బులు పెట్టేందుకు వచ్చిన వాహనంపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒకరు మరణించగా.. ఇద్దరు బ్యాంకు సిబ్బందికి గాయాలయ్యాయి. ఈ ఘటన బీదర్ చోటు చేసుకుంది.

ఏటీఎంకు డబ్బులు తరలిస్తున్న వాహనంపై దోపిడీ దొంగలు దాడి చేశారు. బైక్‌పై వచ్చిన దుండగులు ఒక్కసారిగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఓ సెక్యూరిటీ గార్డు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరో ఇద్దరు బ్యాంకు సిబ్బందికి గాయాలైనట్లు తెలిసింది. దాడి అనంతరం డబ్బు పెట్టెలతో దుండగులు అక్కడి నుంచి ఉడాయించారు. అందులో సుమారు రూ.93 లక్షల నగదు ఉన్నట్లు సమాచారం. మరోవైపు దాడి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిని అక్కడికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. గాయపడిన సిబ్బందిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

# కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకొస్తారు : సుంకె రవిశంకర్



**హైదరాబాద్ :** ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కడిన ముత్యంలా బయటకు వస్తారని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఎన్ని చిల్లర కేసులు, బురదజల్లే కార్యక్రమాలు చేపట్టినా ఏమీ చేయలేరన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యానికి లేదని పేర్కొన్నారు.నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి రైతులకు నీళ్లందించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈడీ కార్యాలయం వద్ద అరెస్టు చేసిన పలువురు బీఆర్ఎస్ నేతలను కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిలో పల్లెరవికుమార్ గౌడ్, క్రిశాంక్, సుమిత్రానంద్, పావని గౌడ్, కీర్తిలత గౌడ్, తదితరులు ఉన్నారు.

# ఆమె డాక్టర్ కాదు..రోగులను నిలువు దోపిడి చేయడమే పని.. చివరకు ఏమైందంటే?




**అమరావతి :** రోగుల ప్రాణాలను కాపాడే వారిని వైద్యో నారాయణ హరీ అంటారు. కాని ఓ కిలాడీ నకిలీ డాక్టర్ అవతారమెత్తి రోగుల వద్ద ఉన్న నగదు బంగారు ఆభరణాలను చోరీ చేయడం వృత్తిగా ఎంచుకొని చివరకు కటకటాలపాలై ఊచలు లెక్కబెడుతుంది. తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో జరిగిన ఘటన వివరాలు తెలుసుకుందాం.వైఎస్సార్ జిల్లా వల్లూరుకు చెందిన శ్రీవాణి అనే యువతి అనస్తీషియా టెక్నీషియన్ అంటూ రోగులను నమ్మించి మోసాలకు పాల్పడుతుంది. రెండు రోజుల క్రితం వెస్లీ అనే మహిళ గాయాలతో రుయా ఆస్పత్రికి వచ్చింది. ఆమెను పరిచయం చేసుకున్న నకిలీ డాక్టర్ స్కానింగ్ కోసం థియేటర్‌లోకి తీసుకెళ్లి ఒంటిపై ఉన్న నగలు తీసేయాలని సూచించగా ఆమె ఒంటిపై ఉన్న రెండు బంగారు చైన్లు, రెండు బంగారు గాజులు తీసి యువతి చేతికి ఇచ్చి బయట ఉన్న తన భర్తకు ఇవ్వాలని కోరింది.అయితే ఇక్కడే నకిలీ డాక్టర్ చేతివాటం ప్రదర్శించి బంగారు గొలుసును తన బ్యాగులో వేసుకుని మిగిలిన వస్తువులను వెస్లీ భర్త చేతికి ఇచ్చింది. తన భార్యపై మరో చైన్ ఉండాలని భర్త విక్టరీ నిలదీయడంతో తనకేమి తెలియదంటూ ఆమె అక్కడి నుంచి వెళ్లిపోయింది.స్కానింగ్ నుంచి బయటకు వచ్చిన వెస్లీ నగలు చూసి అందులో ఒక చైన్ లేకపోవడాన్ని గమనించి సెక్యూరిటీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె కోసం గాలింపు చర్యలు చేపట్టి పట్టుకున్నారు. ఆమె బ్యాగులో ఉన్న బంగారు చైన్‌ను గుర్తించి పోలీసులకు అప్పగించారు.

# క్యూ3లో అదరగొట్టిన ఇన్ఫోసిస్.. నికర లాభాల్లో 11.5శాతం వృద్ధి..!





**న్యూఢిల్లీ:**దేశీయ ఐటీ సర్వీసుల దిగ్గజం ఇన్ఫో సిస్ ప్రస్తుత ఆర్థిక సంవ త్సరం తృతీయ త్రైమాసికంలో అదం౯గొట్టింది. 2023-24తో పోలిస్తే 2024-25 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో 11.46శాతం నికర లాభాలు పెంచుకున్నది. ఈ ఏడాది తృతీయ త్రైమా సికంలో రూ.6,806 కోట్ల కన్సాలిడెటేడ్ నికర లాభం గడించింది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంలో రూ.6,106 కోట్ల నికర లాభం మాత్రమే గడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూలై -సెప్టెంబర్ త్రైమాసికంలో నికర లాభం రూ.6,506కోట్ల నుంచి 4.6 శాతం పెంచుకున్నది.2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కార్యకలాపాల ద్వారా ఆదాయం 7.58 శాతం పెంచుకుని రూ.38,821 కోట్ల నుంచి రూ.41,764 కోట్లకు చేరుకున్నట్లు ఇన్ఫోసిస్ గురువారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయ త్రైమాసికంలో రూ.40,986 కోట్లతో పోలిస్తే, రెవెన్యూలో 1.9శాతం మోస్తరు వృద్ధి సాధించింది. నిర్వహణ లాభాల్లో 21.3 శాతం వృద్ధిరేటును ఇన్ఫోసిస్ నమోదు చేసింది.క్లయింట్లకు దగ్గర కావడంపై కేంద్రీకరించామని ఇన్ఫోసిస్ సీఈఓకం మేనేజింగ్ డైరెక్టర్ సలీల్ పరేఖ్ తెలిపారు.

# తెలంగాణ హైకోర్టుకు 4 కొత్త జడ్జిలు.. వారెవరు? బ్యాక్ గ్రౌండ్ ఇదే



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తుల పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫార్సు చేసింది.తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తుల పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫార్సు చేసింది. ఇందులో ఇద్దరు పురుష జడ్జిలు కాగా.. మరో ఇద్దరు మహిళా జడ్జిలు ఉన్నారు. ఈ నలుగురు ఎవరెవరంటే..ఈ నలుగురిలో జిల్లా జడ్జిల కోటాలో రేణుక యారాను.. సిటీ సివిల్ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ గా వ్యవహరిస్తున్న నర్సింగ్ రావును.. హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఇ. తిరుమలా దేవి.. హైకోర్టు రిజిస్ట్రార్ (పరిపాలన) మధుసూదన్ రావులను తెలంగాణ హైకోర్టు జడ్జిలుగా సుప్రీం కొలీజియం ఈ నెల 11న సిఫార్సు చేసింది. ఈ నలుగురిలో ముగ్గురు హైదరాబాద్ మహానగరంలో పుట్టి పెరిగిన వారు కావటం ఆసక్తికర అంశంగా చెప్పాలి. ఇక.. ఈ నలుగురు న్యాయమూర్తుల బ్యాక్ గ్రౌండ్.. వారి అనుభవాన్ని చూస్తే..రేణుక యారాహైదరాబాద్ కు చెందిన ఐలయ్య.. నాగమణి దంపతులకు 1973 జూన్ 14న రేణుక జన్మించారు. బషీర్ బాగ్ లోని పీజీ కాలేజీ ఆఫ్ లాలో 1998లో ఎల్ఎల్ బీ.. అమెరికా ఫిలడెల్ఫియా వర్సిటీలో ఎల్ఎల్ఎం పూర్తి చేవారు. 1998లో స్టేట్ బార్ కౌన్సిల్ లో లాయర్ గా నమోదై.. సిటీ సివిల్ కోర్టులో ప్రాక్టీస్ షురూ చేశారు. 2012 డిసెంబరులో జిల్లా జడ్జిగా ఎంపికై.. వరంగల్..కరీంనగర్.. రంగారెడ్డి జిల్లాల్లో పని చేశారు. వ్యాట్ ట్రిబ్యునల్ జ్యుడిషియల్ సభ్యుడిగా పని చేశారు. కొంతకాలం రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా విధులు నిర్వర్తిస్తున్నారు.నందికొండ నర్సింగ్ రావుహైదరాబాద్ కు చెందిన పెంటయ్య.. మణెమ్మ దంపతులకు 1969 మే మూడున జన్మించిన ఆయన.. పీఎంఆర్ లా కాలేజీలో 1995లో లా పట్టా పొందారు. అదే ఏడాది రాష్ట్ర బార్ కౌన్సిల్ లో న్యాయవాదిగా పేరు నమోదు చేసకున్నారు. 2012లో నేరుగా జిల్లా జడ్జిగా ఎంపికయ్యారు. విశాఖలో అదనపు జిల్లా జడ్జిగా నియమితులయ్యారు. తర్వాత జ్యుడిషియల్ అకాడమీ.. గుంటూరు.. వరంగల్.. ఎల్ బీ నగర్.. సైబరాబాద్ ఎంఎస్ జేగా.. న్యాయశాఖ కార్యదర్శిగా.. హైకోర్టు జ్యుడిషియల్.. ఇన్ ఫ్రా రిజిస్ట్రార్ గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా పని చేస్తున్నారు. తిరుమలాదేవిజిసంగారెడ్డికి చెందిన ఈమె 1964 జూన్ 2న జన్మించారు. హైదరాబాద్ లో స్కూలింగ్ పూర్తి చేసిన ఆమె.. లాయర్ గా హైకోర్టు.. జిల్లా కోర్టుల్లోనూ పని చేశారు. 2012లో జిల్లా జడ్జిగా ఎంపికై నిజామాబాద్.. ఖమ్మం.. వరంగల్ లో పని చేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జిగా.. హైకోర్టు రిజిస్ట్రార్ గా.. రాష్ట్ర జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్ గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ గా.. విజిలెన్స్ రిజిస్ట్రార్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆమెను హైకోర్టు న్యాయమూర్తిగా సిఫార్సు చేశారు.బీఆర్ మధుసూదన్ రావు1969 మే 25న కాజీపేటకు చెందిన ఎల్లయ్య.. అనసూయ దంపతులకు వీరు జన్మించారు. రైల్వే హైస్కూల్ లో స్కూలింగ్ పూర్తి చేసిన ఆయన కాకతీయ వర్సిటీలో ఎల్ఎల్ బీ.. ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. 1998 - 99లో న్యాయవాదిగా బార్ కౌన్సిల్ లో నమోదయయారు. 2012 డిసెంబరులో జిల్లా జడ్జిగా ఎంపికై నెల్లూరు.. చిత్తూరు.. మూడ్చల్ - మల్కాజిగిరి కోర్టుల్లో పని చేశారు. సీబీఐ కోర్టు ప్రధాన జడ్జిగా.. వ్యాట్ జ్యుడిషియల్ సభ్యులుగా పని చేసిన అనుభవం ఆయనకు సొంతం. అంతేకాదు.. రాష్ట్ర సేవాధికారసంస్థ మెంబర్ సెక్రటరీగా పని చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ వ్యవహరిస్తున్నారు.

# నాడు సైకిల్ పై సామాన్లు.. నేడు స్పేడెక్స్ డాకింగ్.. ఇంట్రస్టింగ్ పోస్ట్!



**న్యూఢిల్లీ:**ఈ సందర్భంగా ఈ ఘతనకు సంబంధించిన అప్ డేట్ ను ఎక్స్ ద్వారా వెల్లడించింది.నాడు సైకిల్ పై సామాన్లు.. నేడు స్పేడెక్స్ డాకింగ్.. ఇంట్రస్టింగ్ పోస్ట్!భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో ఘనత సాధించింది. ఇందులో స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియను సక్సెస్ ఫుల్ గా పూర్తి చేసినట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఈ ఘతనకు సంబంధించిన అప్ డేట్ ను ఎక్స్ ద్వారా వెల్లడించింది. భారతీయులందరికీ అభినందనలు తెలిపింది. ఈ సమయంలో డాట్ ఇండియా ఇంట్రస్టింగ్ పోస్ట్ పెట్టింది.అవును... భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో ఘనత సాధించింది. ఇందులో భాగంగా... ఇటీవల అంతరిక్షంలోకి పంపించిన రెండు ఉపగ్రహాలను సక్సెస్ ఫుల్ గా అనుసంధానం చేసింది. దీనిపై స్పందించిన మోడీ.. ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో దేశ ప్రతిష్టాత్మకం అంతరిక్ష ప్రయోగాలకు ఇది కీలక మెట్టుగా నిలిచిందని తెలిపారు.ఇదే సమయంలో... ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ఇస్రోకు అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా... ఇస్రో శాస్త్రవేత్తలు అంతరిక్షంలో ఉపగ్రహాలను సక్సెస్ ఫుల్ గా డాకింగ్ చేయడం ద్వారా అద్భుతమైన మైలురాయిని సాధించారని.. రాబోయే కాలంలో దేశ ప్రతిష్టాత్మక అంతరిక్ష కార్యకలాపాలకు కీలకమైన ముందడుగు వేస్తుందని తెలిపారు. ఈ సమయంలో డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలీకమ్యునికేషన్స్ (డాట్ ఇండియా) ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. ఇందులో భాగంగా... సైకిల్ పై రాకెట్ పరికరాలను తీసుకెళ్లడం దగ్గర నుంచి నేడు స్పేడెక్స్ డాకింగ్ వరకూ ఇస్రో ప్రయాణం అంటూ నాటి ఫోటోను, నేటి తాజా ఘనతకు సంబంధించిన వీడియోను కలిపి పోస్ట్ చేసింది. ఇది వైరల్ గా మారింది.కాగా... 2024 డిసెంబర్ 30న సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ - సీ60 (పీ.ఎస్.ఎల్.వీ)లో రెండు ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఈ వెహికల్ బయలుదేరిన 15.09 నిమిషాలకు స్పేడెక్స్ - 1బి... 15.12 నిమిషాలకు స్పేడెక్స్ - 1ఏ రాకెట్ నుంచి విడిపోయాయి.ఈ నేపథ్యంలో తాజాగా వీటి అనుసంధాన ప్రక్రియను చేపట్టింది ఇస్రో. ఈ సందర్భంగా వీటి మధ్య దూరాన్ని 15 మీటర్ల నుంచి 3 మీటర్లకు తగ్గించారు. ఇక్కడ ఈ రెండు ఉపగ్రహాలను హోల్డ్ చేసి డాకింగ్ ను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా వేదికగా వెల్లడించింది.

# పొలం పనులు చేసుకుంటున్న మంత్రి

**పశ్చిమ గోదావరి:** ఈ క్రమంలో చాలా మంది క్రికెటర్లు.. ఆట విడుపు కోసం ఫుట్ బాల్ ఆడుతూ, టెన్నీస్ చూస్తూ గడుపుతుంటారు.ఉన్నతమైన స్థానాల్లో ఉన్న చాలా మంది అప్పుడప్పుడూ తమ వృత్తికి సంబంధించిన పనులే కాకుండా ఆట విడుపుగానో, తమకు ఇష్టమైన పనులపై మక్కువతోనో ఇతర పనులు చేస్తు ఉంటుంటారు. ఈ క్రమంలో చాలా మంది క్రికెటర్లు.. ఆట విడుపు కోసం ఫుట్ బాల్ ఆడుతూ, టెన్నీస్ చూస్తూ గడుపుతుంటారు.ఇదే సమయంలో చాలా మంది రాజకీయ నాయకులు అప్పుడప్పుడు క్రికెట్ గ్రౌండ్ లో కనిపిస్తుంటారు. ఇక మరికొంతమంది ఆటవిడుపుగా నలభీమపాకాలు తయారు చేస్తుంటారు.. విదేశాలకు విహారయాత్రలకు మరికొంతమంది వెళ్తుంటారు. ఈ క్రమంలో తాజాగా సొంతూరు వెళ్లి పొలం పనులు చేసుకుంటూ కనిపించారు మంత్రి నిమ్మల.అవును... పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు ఎమ్మెల్యే, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కనుమ పండుగ రోజు తీరిక దొరికిందో ఏమో కానీ.. వ్యవసాయం చేశారు! ఇందులో భాగంగా.. ఉదయాన్నే సొంతూరు అగర్తిపాలెంలోని తన పొలానికి వెళ్లి.. చేలో మందు పిచికారీ చేశారు. దీనికి సంబంధించిన



ఫోటో వైరల్ గా మారింది.ఈ సందర్భంగా స్పందించిన నిమ్మల రామానాయుడు.. తీరిక సమయంలో ఇలా పొలానికి వెళ్లి పని చేయడం నిజమైన సంతృప్తినిస్తుందని తెలిపారు. కాగా... మొదటి నుంచీ ఆయనకు పొలం పనులంటే ఇష్టమని.. కాలేజీలో లెక్చరర్ గా పనిచేస్తున్నప్పుడు కూడా వ్యవసాయం చేసి వరి పండించేవారని చెబుతుంటారు.ఈ క్రమంలో ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పటికీ సామాన్య రైతులా పొలం పనులు చేసుకుంటూ కనిపించారు. ఇందులో భాగంగా వరి చేలో మందులు పిచికారీ చేశారు.

# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత

**న్యూఢిల్లీ,జనవరి 16 :** గతంలో ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక ఏ స్థాయిలో ప్రకంపనల్ని సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేశ కార్పొరేట్ వర్గాల నుంచి రాజకీయ రంగం దాకా ఈ అంశం కుదిపేసిన విషయం తెలిసిందే. ఆ సంస్థ ఇచ్చిన రిపోర్ట్ దెబ్బకి అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఈ సంస్థ రిపోర్ట్ భారత స్టాక్ మార్కెట్లను కూడా వణికించింది. అయితే, తాజాగా ఈ సంస్థ సంచలన నిర్ణయం ప్రకటించింది. కంపెనీ కార్యలాపాలను మూసివేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్ తాజాగా ప్రకటించారు. సంస్థ మూసివేత గురించి కొంతకాలంగా తన ఆత్మీయులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులతో చర్చించినట్లు చెప్పారు. అనేక చర్చల తర్వాత సంస్థను మూసివేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత వెనుక ఎలాంటి బెదిరింపులు, భయాలు, ఆరోగ్య కారణాలు, వ్యక్తిగత అంశాలూ లేవని స్పష్టం చేశారు. తమ ప్రణాళికలు, ఐడియాలు ముగియడంతోనే ఈ నిర్ణయానికి వచ్చినట్లు వివరించారు. 'హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే. సంస్థ స్థాపించినప్పుడు నన్ను నేను నిరూపించుకునేందుకు ఎంతో కష్టపడేవాడిని. అయితే ఇప్పుడు నేను కంఫర్ట్ జోన్‌లో ఉన్నానని అనిపిస్తోంది. ఈ సంస్థ వల్ల ఎంతో సాహసం చేశాను. ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా. అయినప్పటికీ ఎంతో ఉత్సాహంగా పనిచేశా. ఇదంతా నాకో ప్రేమ కథలా అనిపిస్తోంది. ఇకపై నా భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెడతాను' అని నాథన్ అండర్సన్ పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అదానీ గ్రూప్‌పై 106 పేజీల రిపోర్టును రిలీజ్ చేసింది. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతున్నదని, స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీల షేర్ల విలువ పెరిగేలా అక్రమాలకు దిగుతున్నదని సంచలన ఆరోపణలు చేసింది. దీంతో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ ఏకంగా రూ.12 లక్షల కోట్లు హరించుకుపోయింది. అదానీ సంస్థల్లో ఆయా కంపెనీల పెట్టుబడులు, ముఖ్యంగా ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసీ కొన్న వాటాలపై పెద్ద ఎత్తున దుమారం రేగినది విదితమే. చివరకు అదానీ వ్యాపార విస్తరణకు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు సహకరించిందని, దీనిపై లోతుగా దర్యాప్తు జరుగాలని పార్లమెంట్‌లో విపక్షాలన్నీ పట్టుబట్టినదీ తెలిసిందే.

# మాజీ మంత్రి జ్యోతిప్రియాకు బెయిల్ మంజూరు

**కోల్‌కతా,జనవరి 16** పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి జ్యోతిప్రియా మాలిక్‌కు కోల్‌కతాలో మనీల్యాండరింగ్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రజా పంపిణీ స్కీమ్‌లో జరిగిన స్కామ్‌లో 14 నెలలుగా మాలిక్ జైలుశిక్ష అనుభవించారు. 50 లక్షల వ్యక్తిగత పూచీకత్తు, ఇద్దరు 25వేల బాండ్‌పై సాక్షి సంతకాలు చేసిన తర్వాత బెయిల్ మంజూరీ చేశారు. 2023 అక్టోబర్ 27వ తేదీన మాలిక్‌ను ఈడీ అరెస్టు చేసింది. రేషన్ షాపులకు పంపిన ఆహారధాన్యాలను.. అక్రమమార్గంలో దారి మళ్లించి, వాటిని మార్కెట్‌లో అమ్ముకున్నట్లు మాజీ మంత్రి మాలిక్‌పై ఆరోపణలు ఉన్నాయి. 2023, డిసెంబర్ 12వ తేదీన మాలిక్‌పై ఛార్జిషీట్ దాఖలు చేశారు. విచారణకు సహకరించాలని మాలిక్‌కు కోర్టు చెప్పింది. ప్రతి రోజు కోర్టుకు హాజరుకావాలని పేర్కొన్నది. మొబైల్ నెంబర్ ఇవ్వాలని, పాస్‌పోర్టును సరెండర్ చేయాలని ఆదేశించింది. సాక్ష్యులను ప్రభావితం చేయరాదు అని పీఎంఎల్ఏ కోర్టు హెచ్చరించింది. ఆహార, సరఫరాల శాఖకు 2011 నుంచి 2021 మధ్య మాలిక్ మంత్రిగా చేశారు.

# బీఆర్ఎస్ నేతలను వేధించడమే పనిగా పెట్టుకున్న సీఎం రేవంత్: ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**కరీంనగర్:** సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలను వేధించడమే పనిగా పెట్టుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎక్కడికిపోయాయని ప్రశ్నించారు. హామీల అమలు ఎక్కడ అని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతు భరోసా, రైతుబీమా పథకాలు ఎక్కడ అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు.
అక్రమ కేసులతో కేటీఆర్‌ను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ఫార్ములా-ఈ రేసు నిర్వహణకు ప్రపంచ దేశాలు పోటీపడతాయని చెప్పారు. దేశంలోని ఎన్నో రాష్ట్రాలు రేసు నిర్వహణకు పోటీపడ్డాయి. కేటీఆర్ ఎంతో కష్టపడి హైదరాబాద్‌లో ఈ రేసును నిర్వహించారని తెలిపారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచితే కేసులు పెడతారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలనను మరిపిస్తున్నారని మండిపడ్డారు. ఫార్ములా-ఈ రేస్ నిర్వహణతో టెస్లా వంటి ఎన్నో పెద్ద కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయని చెప్పారు. ఓటుకు నోటు కేసులో దొంగ కాబట్టి.. రేవంత్ అందరూ దొంగలే అనుకుంటున్నారని విమర్శించారు. అవినీతి అనేదే లేనప్పుడు ఈడీ కేసు ఎలా పెడుతుందన్నారు. ఒకసారి తెలంగాణ ప్రజలు



ఆలోచించాలని కోరారు. తెలంగాణలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని చెప్పారు. కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీశ్‌రావులను అరెస్టు చేసి రాష్ట్రాన్ని దోచుకోవాలని రేవంత్ చూస్తున్నారని ఆరోపించారు. సంజయ్ కుమార్ కోట్లాది రూపాయలకు అమ్ముడు పోయాడని, అందుకే నీది ఏ పార్టీ అని అడిగానని చెప్పారు. మా బట్టలు విప్పుతామంటే ఊరుకోవాలా అని ప్రశ్నించారు. సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీలో లేకుంటే వార్డు మెంబర్‌గా కూడా గెలవడంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. కరీంనగర్ సమీక్ష సమావేశంలో మంత్రుల ఆదేశాల మేరకు ఎమ్మెల్యేనైన తనను అంతా బెదిరించారని చెప్పారు. కరీంనగర్ ఆర్డీవో ఎవరో తనకు తెలియదని, ఆయన తనపై ఎలా కేసు పెడతారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గతంలో మంత్రి డీకే అరుణని తిట్టలేదా, జూపల్లి కృష్ణారావుని నోటికొచ్చినట్లు మాట్లాడితే ఆయనపై కేసు పెట్టారన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమారే తనపై దాడి చేశాడన్నారు. సమావేశంలో తనది కాంగ్రెస్ పార్టీ అని అధికారుల సమక్షంలో చెప్పిన సంజయ్ కుమార్‌ను డిస్‌క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు. తనపై ఎలాంటి క్రిమినల్ కేసు, ల్యాండ్ గ్రాబింగ్ కేసులు లేవని, పీడీ యాక్ట్ ఎలా పెట్టాలని చూస్తున్నారని ప్రశ్నించారు. ఒకవేళ పెట్టాలనుకుంటూ రేవంత్ రెడ్డితో మొదలు పెట్టాలన్నారు. 13 నెలల్లో అక్రమ అరెస్టులు తప్ప రేవంత్ రెడ్డి రాష్ట్రంలో చేసిందేమీ లేదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఒక్క హామీ నెరవేర్చకుండా 13 నెలలుగా రేవంత్ సర్కార్ కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. అవినీతే లేని ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని చెప్పారు. కాంగ్రెస్ చిల్లర చేష్టలతో బీఆర్ఎస్ నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. కేటీఆర్, హరీశ్‌రావులపై మాట్లాడే స్థాయి మేడిపల్లి సత్యంకు లేదని విమర్శించారు.

# నిరుద్యోగులకు శుభవార్త.. ఐబీపీఎస్ ఎగ్జామ్ క్యాలెండర్ విడుదల



**న్యూఢిల్లీ:** కొత్త ఏడాదిలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు శుభవార్త. బ్యాంకు ఉద్యోగాలకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు.. ఐబీపీఎస్ శుభవార్త వినిపించింది. 2025 ఏడాదికి గానూ ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో చేపట్టనున్న ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఐబీపీఎస్ ఎగ్జామ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. ఈ జాబ్ క్యాలెండర్ ద్వారా ఆయా బ్యాంకుల్లో ఆఫీసర్ స్కేల్ 1, 2, 3, ఆఫీస్ అసిస్టెంట్లు వంటి ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల్లో ప్రొబేషనరీ ఆఫీసర్లు, మేనేజ్‌మెంట్ ట్రెయినీలు, స్పెషలిస్ట్ ఆఫీసర్లు, వినియోగదారుల సేవా సహాయకుల వంటి పోస్టుల భర్తీని చేపట్టనున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులకు సంబంధించిన ఆన్‌లైన్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షల తేదీల వివరాల కోసం అధికారిక పోర్టల్ చూడొచ్చు. ఐబీపీఎస్ పరీక్షల వివరాలు.. ఆఫీసర్ స్కేల్ 1 : ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఆఫీస్ అసిస్టెంట్లు, ఆఫీసర్ స్కేల్ 1, 2, 3 స్థాయి ఉద్యోగాల భర్తీకి ఉమ్మడిగా ప్రిలిమినరీ పరీక్షలు జరుగుతాయి. ఆఫీసర్ స్కేల్ 1 స్థాయి పోస్టులకు దరఖాస్తు చేసేవారికి ఈ ఏడాది జులై 27న, ఆగస్టు 2, 3 తేదీల్లో ప్రిలిమినరీ పరీక్షలను నిర్వహిస్తారు. దీనికి సంబంధించిన మెయిన్స్ పరీక్ష నవంబరు 13న జరుగుతుంది. ఆఫీసర్ స్కేల్ 2, 3 : ఈ పోస్టులకు సంబంధించిన పరీక్ష తేదీలను ఐబీపీఎస్ విడుదల చేయలేదు. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించే వారికి నవంబరు 13న మెయిన్స్ పరీక్ష ఉంటుంది. ఆఫీస్ అసిస్టెంట్స్ : ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారికి ఆగస్టు 30, సెప్టెంబరు 6,7 తేదీల్లో ప్రిలిమినరీ పరీక్షలను నిర్వహిస్తారు. దీనిలో అర్హత సాధించే వారికి నవంబరు 9న మెయిన్స్ పరీక్ష జరుగుతుంది. ప్రొబేషనరీ ఆఫీసర్లు/మేనేజ్‌మెంట్ ట్రెయినీలు : ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసే వారికి అక్టోబరు 4, 5, 11 తేదీల్లో ప్రిలిమినరీ పరీక్షలు జరుగుతాయి. మెయిన్స్ పరీక్ష నవంబరు 29న జరుగుతుంది. స్పెషలిస్ట్ ఆఫీసర్స్? : ఈ పోస్టులకు దరఖాస్తు చేసే వారికి నవంబరు 22, 23 తేదీల్లో ప్రిలిమినరీ పరీక్షలు జరుగుతాయి. 2026 సంవత్సరం జనవరి 4న మెయిన్స్ పరీక్షలు జరుగుతాయి. కస్టమర్ సర్వీస్ అసోసియేట్స్ : ఈ పోస్టులకు దరఖాస్తు చేసే వారికి డిసెంబరు 6,7, 13, 14 తేదీల్లో పరీక్షలు ప్రిలిమినరీ జరుగుతాయి.

# హైదరాబాద్‌లో ఇండ్లకు తగ్గిన గిరాకీ.. 36 శాతం డౌన్.. కారణమిదేనా..?!

**హైదరాబాద్ :** దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల పరిధిలో డిసెంబర్ త్రైమాసికంలో ఇండ్ల విక్రయాలు తగ్గుముఖం పట్టాయి. ఇండ్ల ధరలు ఎక్కువగా ఉండటం వల్లే డిమాండ్ తగ్గిందని ప్రముఖ రియాల్టీ కన్సల్టెంట్ సంస్థ ప్రాప్ టైగర్ పేర్కొంది. 2023-24 డిసెంబర్ త్రైమాసికంతో పోలిస్తే 2024-25 డిసెంబర్ త్రైమాసికంలో ఇండ్ల విక్రయాలు 26 శాతం తగ్గి 1,06,038 యూనిట్లకు పడిపోయాయి. 2023-24 డిసెంబర్ త్రైమాసికంలో ఇండ్ల విక్రయాలు 1,43,482 యూనిట్లుగా ఉన్నాయని ప్రాప్ టైగర్ వెల్లడించింది. 2023తో పోలిస్తే 2024లో ఇండ్ల విక్రయాలు మాత్రం ఆరుశాతం వృద్ధి చెందాయి. అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా, ఢిల్లీ-ఎన్‌సీఆర్ (నొయిడా, గ్రేటర్ నొయిడా, ఘజియాబాద్, ఫరీదాబాద్), ముంబై మెట్రో పాలిటన్ రీజియన్ (ముంబై, నేవీ ముంబై, థాణె), పుణె పరిధిలో 2023లో 4,10,791 ఇండ్లు అమ్ముడైతే, 2024లో 4,36,992 యూనిట్లు అమ్ముడు పోయాయి. 'అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో పండుగల సీజన్ నేపథ్యంలో ఇండ్ల విక్రయాలు



పెరుగుతాయని అంచనా వేశారం. పలు రీజియన్ల పరిధిలో ఇండ్ల అమ్మకాలతోపాటు కొత్త వెంచర్ల ప్రారంభం కూడా తగ్గుముఖం పట్టింది'అని ప్రాప్ టైగర్ డాట్ కామ్, హౌసింగ్ డాట్ కామ్ గ్రూప్ సీఈఓ ధృవ్ అగర్వాల్ తెలిపారు. వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, పలు అంతర్జాతీయ పరిణామాలు, ఆస్తులు ప్రత్యేకించి ఇండ్ల ధరలు పెరిగిపోవడంతో ఇటు డెవలపర్లు, అటు ఇండ్ల కొనుగోలుదారులు వేచి చూసే ధోరణి కనబరిచారు. నెమ్మదించిన ఆర్థిక వృద్ధిరేటు, ఇప్పట్లో వడ్డీరేట్లు తగ్గే సంకేతాలు లేకపోవడంతో ఇండ్ల కొనుగోలుదారులు ఆచితూచి స్పందిస్తున్నారు. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో మాత్రమే అధిక ఇండ్ల విక్రయాలు జరిగాయి. 2023తో పోలిస్తే 2024లో ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో ఇండ్ల విక్రయాలు 6528యూనిట్ల నుంచి 9808 యూనిట్లకు పెరిగాయి. ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ పరిధిలో 31 శాతం తగ్గి 48,553 యూనిట్ల నుంచి 33,617 యూనిట్లకు పరిమితం అయ్యాయి. పుణెలోనూ 31శాతం క్షీణత నమోదైంది. 2023 డిసెంబర్ త్రైమాసికంలో 18,240 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. కర్ణాటక రాజధాని బెంగళూరులో 23 శాతం క్షీణతతో 13,236 యూనిట్లకు, తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో 36 శాతం తగ్గి 13,179 యూనిట్లకు చేరుకున్నాయి. చెన్నైలో ఐదు శాతం తగ్గి 4,073 ఇండ్ల విక్రయాలు నమోదైతే, అహ్మదాబాద్‌లో 34 శాతం పతనమై 15,310 యూనిట్ల నుంచి 10,170 యూనిట్లకు పరిమితం అయ్యాయి.

# అందాల కశ్మీర్ మంచు కొండల్లో.. మిస్టరీ మరణాలు

**కశ్మీర్ :** ఇక్కడి రాజౌరీ జిల్లా బుధాల్ గ్రామంలో 45 రోజుల్లో 15 మంది అనుమానాస్పద రీతిలో చనిపోయారు. కశ్మీర్ అంటే దాల్ సరస్సు సోయగం.. కశ్మీర్ అంటే హిమాలయ పర్వతాల అందం.. అలాంటి కశ్మీర్ ను చూడాలంటే ఇప్పుడే సరైన సమయం.. నిండా మంచు దుప్పటిని కప్పుకొని ఉండే హిమాలయాల సొగసు ఎంత చూసినా తీరనిది. అయితే, తాజాగా కశ్మీర్ కొండల్లో మిస్టరీ మరణాలు గుబులు పుట్టిస్తున్నాయి. ఇక్కడి రాజౌరీ జిల్లా బుధాల్ గ్రామంలో 45 రోజుల్లో 15 మంది అనుమానాస్పద రీతిలో చనిపోయారు. వైరస్ దాడి జరిగిందా..? మంచు విపరీతంగా కురిసే ఈ కాలంలో రాజౌరీ జిల్లాలో వరుస మరణాలకు ఏమైనా వైరస్ దాడి కారణమా? అనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఉష్ణోగ్రతలు బాగా పడిపోతున్న నేపథ్యంలో బ్యాక్టీరియా కానీ, సాంక్రమిక వ్యాధులు సోకాయా? అని కూడా భావించారు. కానీ, ఇవేవీ కారణం కాదని తేలింది. ఈ నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా



ప్రభుత్వం నిశితంగా ఫోకస్ పెట్టింది. వరుస మరణాలపై 11 మందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఆ విందే కారణమా?
బుధాల్ లో డిసెంబర్ 7న విందు జరిగింది. అనంతరం ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ఐదుగురు చనిపోయారు. గత నెల 12న మరో కార్యక్రమంలో విందు ఆరగించిన మరో కుటుంబంలోని 9 మంది అనారోగ్యం బారిన పడ్డారు. ముగ్గురు చనిపోయారు. ఈ నెల 12న ధావత్ లో పాల్గొన్న మరో కుటుంబంలోని పదిమంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బుధవారం పదేళ్ల బాలిక చనిపోయింది. నెలన్నరలోనే 15 మంది చనిపోవడం బుధాల్ గ్రామంలో భయాందోళనలకు కారణమైంది. కశ్మీర్ వైద్యాధికారులు.. బాధితుల నమూనాలను ఎన్ఐవీ (పుణె), ఎన్‌సీడీసీ (దిల్లీ), ఎన్ఐటీఆర్ (లక్నో), డీఆర్‌డీఈ (గ్వాలియర్), చండీగఢ్, జమ్మూలలో ఉన్న ల్యాబ్‌లకు పంపారు. మరణాలకు వైరస్ లేదా బ్యాక్టీరియా కారణం కాదని తేలింది. ఐఐటీఆర్ (టాక్సికాలజీ రీసెర్చ్) నిర్వహించిన విశ్లేషణలో మాత్రం ఆ నమూనాల్లో విష పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు.

# శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్ నిర్మాణానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం




**న్యూఢిల్లీ:** భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం దక్కినట్లు మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మూడవ లాంచ్‌ప్యాడ్ ద్వారా నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్(ఎన్జీఎల్వీ)ను ప్రయోగిం చనున్నారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్య లోకి మోసుకెళ్లగలవని ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్య లు చేశారు. నాలుగేళ్లలో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.
సుమారు 3985 కోట్ల ఖర్చుతో ఆ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. రోదసి ప్రయోగాలకు చెందిన మౌలిక సదుపాయాల కల్పనలో ఇదొక ముఖ్యమైన మైలురాయిగా మారనున్నట్లు ఆయన చెప్పారు. మొ దటి, రెండవ లాంచ్‌ప్యాడ్లతో పోలిస్తే .. మూడవ లాంచ్‌ప్యాడ అధిక సామర్థ్యంతో ఉండనున్నట్లు చెప్పారు.

# తాత అడుగుజాడల్లో హిమాన్షు రావు.. వ్యవసాయ క్షేత్రంలో ఏం చేశాడో తెలుసా..?

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ఉద్యమ రథసారథి, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఎందరికో ఆదర్శం. అటు ఉద్యమ సమయంలోనూ, ఇటు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ.. వ్యవసాయంపై తనకున్న మక్కువను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు. బిజీ షెడ్యూల్‌లోనూ వ్యవసాయంపై దృష్టి సారించేవారు కేసీఆర్. అంతేకాదు.. ఈ రాష్ట్రం



పచ్చదనంతో కళకళలాడనే ఉద్దేశంతో హరితహారం వంటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని చేపట్టి.. హరిత విజయం సాధించారు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ఎక్కడా చూసినా భూమికి ఆకుపచ్చ రంగేసినట్టు.. ఈ రాష్ట్రాన్ని తయారు చేశారు కేసీఆర్. ప్రతి ఏడాది కొన్ని కోట్ల మొక్కలు నాటి హరిత సంపదను సృష్టించారు. ఇప్పుడు కేసీఆర్ అడుగుజాడల్లో ఆయన మనువడు కల్వకుంట్ల హిమాన్షు రావు నడుస్తున్నాడు. తీరిక సమయంలో తన తాతయ్యతో వ్యవసాయ క్షేత్రంలో హిమాన్షురావు గడుపుతూ.. రైతన్నలా కష్టపడుతున్నాడు. పార చేతబట్టి.. అన్నదాతల మారిపోయాడు. చెమటోడ్చి వ్యవసాయ పనుల్లో నిమగ్నమైపోయాడు. మనువడు పడుతున్న కష్టాన్ని చూసి కేసీఆర్ కూడా మురిసిపోయారు.
ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో హిమాన్షు రావు తన తాత సూచనలతో తానే స్వయంగా పారతో మట్టి తీసి, ఓ చెట్టును నాటాడు. ఆ చెట్టు చుట్టూ ఎరువును కూడా పోసి మళ్లీ పారతో మట్టిని కప్పాడు. ఆ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేసిన హిమాన్షు.. ఓ సందేశం ఇచ్చాడు. ఉత్తముల నుంచి నేర్చుకోవడం అని రాసుకొచ్చాడు. వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించడానికి అడవుల పెంపకం చాలా అవసరం అని పేర్కొన్నాడు. మన సహజ వనరులను రక్షించడం, సంరక్షించడం మన బాధ్యత అని హిమాన్షు రావు మేసేజ్ ఇచ్చాడు.

# నామినేటెడ్ పదవి ఇవ్వకుంటే.. గాంధీ భవన్ మెట్ల మీద ధర్నా చేస్తా : సునీతారావు



**హైదరాబాద్ :** త్వరలోనే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో పదవుల కోసం కాంగ్రెస్ పార్టీలో అప్పుడే ముసలం మొదలైంది. పార్టీ కోసం కష్టపడి పని చేసిన అర్హులకు పదవులు దక్కకుంటే గాంధీ భవన్ ముట్టడిస్తామని ఇప్పటికే ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు హెచ్చరించారు. తాజాగా నాకు నామినేటెడ్ పదవి ఇవ్వకుంటే గాంధీ భవన్ మెట్ల మీద ధర్నా చేస్తానని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు హెచ్చరించారు. ఒక బీసీ మహిళగా, ముదిరాజ్ బిడ్డగా నామినేటెడ్ పదవికి అన్ని రకాలుగా నేను అర్హురాలినని స్పష్టం చేశారు. నన్ను ఎమ్మెల్సీ చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడని గుర్తు చేశారు. పదవి దక్కకుంటే పీసీసీ చీఫ్‌ని అడ్డుకుంటానని తేల్చి చెప్పారు. ఇప్పటికే మంత్రి వర్గ విస్తరణతో ఎన్ని గొడవలు అవుతాయోనని ఆ పార్టీ నేతలు తలలు పట్టుకుంటుంటే వాటికి తోడుగా నామినేటెడ్ పోస్టుల గొడవ తమ ప్రాణం మీదకు వచ్చిందని ఆందోళన చెందుతున్నారు. గతంలతోనే యాదవులకు కేబినెట్‌లో చోటు దక్కకపోవడంతో గాంధీ భవన్ ఎదుట ఆందోళనలు చేపట్టారు. ఇప్పుడు ఒక్కొక్కరుగా తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తుండటంతో ఏం చేయాలో తెలియక కాంగ్రెస్ పెద్దలు తలలు పట్టుకుంటున్నారు.

# ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పిటిషన్ దాఖలు

**న్యూఢిల్లీ :** బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసిన 9 నెలలు అవుతున్నా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు



చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, డాక్టర్ సంజయ్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి 6 నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని కోర్టుకు బీఆర్ఎస్ తెలిపింది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ పేర్కొంది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోర్టును బీఆర్ఎస్ కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో తీర్పు వచ్చిందని గుర్తు చేసింది. మేఘా చంద్ర కేసు తీర్పుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవట్లేదని బీఆర్ఎస్ తెలిపింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.

# మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై కేసు నమోదు



**నాగర్‌కర్నూల్ :** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై కేసు నమోదైంది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలోని భ్రమరాంబ ఆలయం వద్ద నిన్న(గురువారం) రాత్రి పోలీసు విధులకు ఆటంకం కలిగించాడని మాజీ ఎమ్మెల్యే బాలరాజుపై ఎస్ఐ రమేశ్ ఫిర్యాదు చేశారు. ఈమేరకు గువ్వల బాలరాజు, పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ ఆలయంలో ఉన్నాడని, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును ఆలయంలోకి అనుమతించలేదు.

## లాభాల్లో ముగిసిన మార్కెట్లు.. సెన్సెక్స్ 318 పాయింట్లు జంప్..!



**న్యూఢిల్లీ:**దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 77,319.50 పాయింట్ల వద్ద లాభా ల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,895.51 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 77,319.50 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 318.74 పాయింట్లు పెరిగి.. 77,042.82 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 98.60 పెరిగి.. 23,311.80 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 2669 షేర్లు లాభపడ్డాయి. మరో 1,132 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ పోర్ట్స్ ఉన్నాయి. ట్రెంట్, టాటా కన్స్యూమర్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హెసీఎల్ టెక్, విప్రో నష్టపోయాయి.బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఒకశాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.4 శాతం పెరిగింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఫార్మా మినహా మిగతా అన్ని రంగాల సూచీలు మెటల్, మీడియా, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ, ఆటో 0.5 నుంచి 2.5 శాతం పెరిగాయి.

## మోదీ, రేవంత్ రెడ్డిని ఢీకొట్టే సత్తా నాకు తప్ప ఎవరికీ లేదు.. కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు

**వరంగల్ :** ప్రధాని నరేంద్ర మోదీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఢీకొట్టే సత్తా నాకు తప్ప ఎవరికీ లేదు అని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెడ్డి రాజ్యాన్ని పడగొట్టి.. బీసీ రాజ్యాన్ని నిలబెట్టాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్‌లో మీడియాతో కేఏ పాల్ మాట్లాడారు.వరంగల్‌లో మీట్ ది ప్రెస్ పెట్టకుండా పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనను అడ్డుకున్నారని కేఏ పాల్ ఆరోపణలు చేశారు. సదాశివపేటను అభివృద్ధి చేసినట్టు వరంగల్ జిల్లాను అభివృద్ధి చేస్తానని చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా శాంతి పార్టీని గెలిపించండి.. 100 రోజుల్లో ఉచిత విద్య, వైద్యం అందిస్తాను. సంవత్సరంలో నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తానని పాల్ పేర్కొన్నారు.కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోవడం లేదు. రేవంత్ రెడ్డి వసూలు చేసిన ట్యాక్స్ డబ్బులతో ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇన్వెస్టర్లు లేక అదానీకి కట్టపెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పులు పెరుగుతున్నాయి. ప్రజలు కష్టాల పాలవుతున్నారు అని పాల్ పేర్కొన్నారు.రెడ్ల పార్టీలల్లోని బీసీలు బయటకు రండి.. ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డిని ఢీకొడుదాం. చిత్తశుద్ధి ఉన్న ఏ ఒక్క బీసీ, ఎస్సీ, ఎస్టీలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకూడదు.



రాబోయే ఎన్నికల్లో తాను సీఎం అవుతానని కేఏ పాల్ ప్రకటించుకున్నారు. మోదీ, రేవంత్ రెడ్డిని ఢీకొట్టే సత్తా నాకు తప్ప ఎవరికీ లేదు.. కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు రాబోయే ఎన్నికల్లో తానే ముఖ్యమంత్రిని అని.. మోదీ, రేవంత్ రెడ్డిని ఢీకొట్టే సత్తా తనకు తప్ప ఎవరికీ లేదని కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెడ్ల రాజ్యాన్ని పడగొట్టి.. బీసీల రాజ్యాన్ని తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.మోదీ, రేవంత్ రెడ్డిని ఢీకొట్టే సత్తా నాకు తప్ప ఎవరికీ లేదు.. కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు ప్రధాని నరేంద్ర మోదీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఢీకొట్టే సత్తా నాకు తప్ప ఎవరికీ లేదు అని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెడ్డి రాజ్యాన్ని పడగొట్టి.. బీసీ రాజ్యాన్ని నిలబెట్టాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్‌లో మీడియాతో కేఏ పాల్ మాట్లాడారు.వరంగల్‌లో మీట్ ది ప్రెస్ పెట్టకుండా పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనను అడ్డుకున్నారని కేఏ పాల్ ఆరోపణలు చేశారు. సదాశివపేటను అభివృద్ధి చేసినట్టు వరంగల్ జిల్లాను అభివృద్ధి చేస్తానని చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజా శాంతి పార్టీని గెలిపించండి.. 100 రోజుల్లో ఉచిత విద్య, వైద్యం అందిస్తాను. సంవత్సరంలో నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తానని పాల్ పేర్కొన్నారు.కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోవడం లేదు. రేవంత్ రెడ్డి వసూలు చేసిన ట్యాక్స్ డబ్బులతో ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇన్వెస్టర్లు లేక అదానీకి కట్టపెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పులు పెరుగుతున్నాయి. ప్రజలు కష్టాల పాలవుతున్నారు అని పాల్ పేర్కొన్నారు.రెడ్ల పార్టీలల్లోని బీసీలు బయటకు రండి.. ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డిని ఢీకొడుదాం. చిత్తశుద్ధి ఉన్న ఏ ఒక్క బీసీ, ఎస్సీ, ఎస్టీలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకూడదు. రాబోయే ఎన్నికల్లో తాను సీఎం ప్రకటించుకున్నారు.

## ప్రకాశం జిల్లాలో విషాదం.. సముద్ర స్నానానికి వెళ్లి ముగ్గురు మృతి



ప్రకాశం : ఏపీలోని ప్రకాశం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. సముద్ర స్నానానికి వెళ్లిన ఐదుగురిలో ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరు గల్లంతయ్యారు. సింగరాయకొండ పాకల బీచ్‌లో గురువారం ఐదుగురు సముద్రస్నానానికి వెళ్లారు. సముద్రంలో అలల తాకిడికి ఐదుగురూ గల్లంతయ్యారు. గల్లంతైన ఇద్దరిలో ఒకరిని జాలర్లు కాపాడగా మరో ముగ్గురు మృతి చెందారు. మరొకరి కోసం మెరైన్ పోలీసులు గాలింపు చర్యలు మొదలు పెట్టారు. మృతులు పొన్నలూరు మండలం తిమ్మపాలెంకు చెందిన వారిగా గుర్తించారు. మృతదేహాలను కందుకూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## విటమిన్ డి లభించే వెజ్ ఆహారాలు ఇవే.. వీటిని రోజూ తప్పక తినాలి..



**హైదరాబాద్ :** మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని రకాల పోషకాలు ఉండే ఆహారాలను మనం రోజూ తీసుకోవాలి. అయితే నీటిలో కరిగే పోషకాలను రోజూ తీసుకోవాలి. కానీ కొవ్వులో కరిగే విటమిన్లను రెండు లేదా మూడు రోజులకు ఒకసారి తీసుకుంటే చాలు. అలాంటి విటమిన్లలో విటమిన్ డి కూడా ఒకటి. ఇది కొవ్వులో కరుగుతుంది. కనుక ఈ విటమిన్ ను రోజూ తీసుకోవాల్సిన అవసరం లేదు. విటమిన్ డి మన శరీరానికి తగినంతగా లభిస్తే శరీరం ఈ విటమిన్‌ను నిల్వ చేసుకుంటుంది. తరువాత అవసరాల కోసం ఉపయోగించుకుంటుంది. అయితే విటమిన్ డి మనకు ఎలా లభిస్తుందో అందరికీ తెలిసిందే. దీన్ని మనం సూర్యరశ్మి ద్వారా పొందవచ్చు. రోజూ ఉదయం కాసేపు సూర్య రశ్మిలో శరీరం తగిలేలా ఉంటే దాంతో మన చర్మం కింది భాగంలో విటమిన్ డి తయారవుతుంది. కనుకనే డాక్టర్లు సైతం రోజూ కాసేపు ఎండలో నిలబడాలని చెబుతుంటారు. అయితే విటమిన్ డి మనకు పలు వెజిటేరియన్ ఆహారాల్లోనూ లభిస్తుంది.

పుట్టగొడుగులు..విటమిన్ డి మన శరీరంలో చాలా ముఖ్య పాత్రను పోషిస్తుంది. విటమిన్ డి ఎముకలను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అయితే వెజిటేరియన్లు విటమిన్ డి అంటే కేవలం మాంసాహారంలోనే ఉంటుందని అనుకుంటారు. అలా భావిస్తే పొరపాటు పడినట్లే. ఎందుకంటే విటమిన్ డి పలు వెజ్ ఆహారాల్లోనూ లభిస్తుంది. మనలో చాలా మంది పుట్టగొడుగులను ఎంతో ఇష్టంగా తింటారు. ఒకప్పుడు కేవలం వర్షాకాలం సీజన్‌లోనే ఇవి లభించేవి. కానీ ఇప్పుడు మనం ఎప్పుడు కావాలంటే అప్పుడు పుట్ట గొడుగులను తినవచ్చు. పుట్టగొడుగులను విటమిన్ డికి చక్కని నెలవుగా చెప్పవచ్చు. యూఎస్‌డీఏ చెబుతున్న ప్రకారం 100 గ్రాముల పుట్టగొడుగులను తినడం ద్వారా 7ఐయూ విటమిన్ డి లభిస్తుంది. అందువల్ల పుట్ట గొడుగులను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. పెరుగు..మార్కెట్‌లో మనకు లభించే బ్రేక్‌ఫాస్ట్ సిరియల్స్ కొన్నింటిలోనూ విటమిన్ డి ఉంటుంది. అలాగే వీటిని తింటే పలు ఇతర పోషకాలను కూడా పొందవచ్చు. అయితే పోషకాహార నిపుణుల సూచన ప్రకారం వీటిని తింటే ఎంతో మేలు పొందవచ్చు. అదేవిధంగా చాలా మంది పెరుగును కూడా ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే పెరుగులోనూ విటమిన్ డి ఉంటుంది. పెరుగును రోజువారి ఆహారంలో తప్పకుండా తీసుకోవాలి. దీంతో విటమిన్ డిని పొందవచ్చు. అలాగే సోయాపాలతో తయారు చేసే తోఫులోనూ విటమిన్ డి సమృద్ధిగానే లభిస్తుంది. తోఫును కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి.నారింజ పండ్లు..నారింజ పండ్లలో కేవలం విటమిన్ సి ఉంటుందని భావిస్తారు. కానీ ఈ పండ్లలో విటమిన్ డి కూడా సమృద్ధిగానే ఉంటుంది. కనుక నారింజ పండ్లను తరచూ తింటుండాలి. రోజుకు ఒక నారింజ పండును తింటే విటమిన్ డిని సమృద్ధిగా పొందవచ్చు. అలాగే పాలు, పాల సంబంధ పదార్థాల్లోనూ విటమిన్ డి సమృద్ధిగానే ఉంటుంది. ముఖ్యంగా పాలు, పెరుగు, చీజ్, నెయ్యి తదితర ఆహారాల్లో మనకు విటమిన్ డి లభిస్తుంది. వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల విటమిన్ డిని పొందవచ్చు. ఇలా పలు రకాల ఆహారాలను తింటే విటమిన్ డి లభిస్తుంది.

## గోద్రా రైలు ఘటనపై ఫిబ్రవరి 13న సుప్రీంకోర్టులో విచారణ



**న్యూఢిల్లీ:** 2002లో జరిగిన గోద్రా రైలు ఘటనపై.. ఫిబ్రవరి 13వ తేదీన విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. గుజరాత్ ప్రభుత్వంతో పాటు అనేక మంది దాఖలు చేసిన పిటీషన్లపై విచారణ చేపట్టనున్నది. ఈ కేసు విచారణకు మరో తేదీని ఇవ్వబోమని జస్టిస్ జేకే మహేశ్వరి, అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది.2002, ఫిబ్రవరి 27వ తేదీన సబర్మతి రైలుకు చెందిన ఎస్-6 బోగీలో చెలరేగిన మంటల్లో సుమారు 59 మంది ప్రయాణికులు మరణించారు. ఆ కేసులో 2017లో గుజరాత్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ అనేక మంది సుప్రీంలో అప్పీల్ చేసుకున్నారు. జీవిత ఖైదు శిక్ష పడిన 11 మంది నిందితులకు మరణశిక్ష విధించాలని కోరుతూ గత ఏడాది ఫిబ్రవరిలో గుజరాత్ సర్కారు సుప్రీంను ఆశ్రయించింది.అయితే గురువారం విచారణ సమయంలో ఓ నిందితుడి తరపున లాయర్ హాజరయ్యారు. కానీ ఆధారాలు సమర్పించలేకపోయారు. గత ఏడాది నుంచి ఈ కేసును ఇప్పటి అయిదు సార్లు వాయిదా వేశానని, ఇక మళ్లీ వాయిదా వేయబోమని జస్టిస్ మహేశ్వరి తెలిపారు. కొందరు నిందితులకు చెందిన క్షమాభిక్ష పిటీషన్లు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నట్లు సుప్రీంకు లాయర్ తెలిపారు. గుజరాత్ ప్రభుత్వ అప్పీల్‌పై ముందుగా విచారణ చేపట్టాలని సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే కోరారు.

## బీజాపూర్‌లో ఐఈడీ బ్లాస్ట్.. బలగాలకు గాయాలు




**ఛత్తీస్‌గఢ్:**ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలడంతో భద్రతా సిబ్బంది గాయపడ్డారు. కోబ్రా యూనిట్‌లో పని చేస్తున్న మృదుల్ బర్మన్, మహ్మద్ ఇషాక్‌కు కాళ్లకు గాలయ్యాయయి. వెంటనే వారిని బీజాపూర్ ఆసుప్రతికి తరలించారు. అక్కడి నుంచి రాయ్‌పూర్‌కు రెఫర్ చేశారు. సమాచారం మేరకు.. బసగూడ పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో పుట్కేల్ క్యాంప్ నుంచి సీఆర్‌పీఎస్, కోబ్రా సంయుక్త బృందం సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో నక్సల్స్ అమర్చిన ఐఈడీ పేలడంతో ఇద్దరు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. ప్రస్తుతం ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నెల 12న జంగ్లా పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని జాగూర్ సమీపంలో నక్సలైట్లు ఐఈడీని పేల్చిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు డీఆర్‌జీ సైనికులు గాయపడగా.. ఇద్దరినీ చికిత్స కోసం రాయ్‌పూర్‌కు తరలించారు.

## భారత గణతంత్ర వేడుకలకు చీఫ్ గెస్ట్‌గా ఇండోనేషియా అధ్యక్షుడు



**న్యూఢిల్లీ :** భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవా సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారికంగా గురువారం ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు ఇండోనేషియా అధ్యక్షుడు రిపబ్లిక్ వేడుకలకు హాజరవుతున్నట్లు తెలిపింది. ఈ క్రమంలో ఇండియాలో ఇండోనేషియా ప్రెసిడెంట్ జనవరి 25, 26 తేదీల్లో పర్యటించనున్నారు.2024 అక్టోబర్‌లో ప్రబోవా సుబియాంటో ఇండోనేషియా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. భారత్‌లో ఆయన అడుగుపెట్టడం ఇదే తొలిసారి అని విదేశాంగ శాఖ ప్రకటించింది. ఈ పర్యటన రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు దోహద పడుతుందని తెలిపింది. ప్రాంతీయ, ప్రపంచ సమస్యలను చర్చించడానికి అవకాశాన్ని కల్పిస్తుందని విదేశాంగ శాఖ పేర్కొంది. సుబియాంటో 2020లో ఇండోనేషియా రక్షణ మంత్రిగా న్యూఢిల్లీని సందర్శించారు.గా 1950 నుంచి భారత్ తన మిత్ర దేశాల అధినేతలను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తోంది. 1952, 53, 66ల్లో మాత్రమే విదేశీ అథితులు లేకుండా రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించారు. 2024లో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మక్రాన్ ముఖ్య అతిథిగా రాగా.. 2023లో ఈజిప్ట అధ్యక్షుడు అబ్దెల్ ఫట్టా ఎస్-సిసిని అతిథిగా వచ్చారు. 2021, 2022 సంవత్సరాల్లో కరోనా కారణంగా గణతంత్ర దినోత్సవ వేడుకలకు అతిథులను ఆహ్వానించలేదు.అంతకుముందు 2020లో బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో, 2019లో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2018లో ఆసియా దేశాలకు చెందిన 10 మంది నాయకులు వచ్చారు. 2017లో అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ రాగా.. 2016లో ఫ్రెంచ్ అప్పటి అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ హొలాండే, 2015లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 2007లో పుతిన్(రష్యా), 2008లో నికోలస్ సర్కోజీ(ఫ్రాన్స్) హాజరయ్యారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ:**ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని గురు వారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకు న్నది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి.

వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వేతనం సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నియమించనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వచ్చే నెలలో కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర కేబినెట్ సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం.. యాదాద్రి జిల్లా వాసులు నలుగురు మృతి

**మహారాష్ట్ర :**మహారాష్ట్రలోని ఔరంగాబాద్ వద్ద గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. యాత్రికులతో వెళ్తున్న తుఫాన్ వాహనం.. అదుపుతప్పి ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోయారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని




సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడడంతో, వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితులంతా యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొండగడప గ్రామానికి చెందిన వారు. షిరిడి దైవ దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేయాలి

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్




**హైదరాబాద్ : జనవరి 16 ,** పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి సంక్షేమం కోసం పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన పాల్గొని



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్ఎఫ్ స్థాపించిన నుండి ఇప్పటివరకు పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం డీఎస్ఎఫ్ వారు నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అభినందించారు. జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ విద్యార్థి నేత, డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, తెలంగాణ పాలిటెక్నీక్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ముందు వరుసలో ఉండి కొట్లాడిన పాలిటెక్నిక్ విద్యార్థులు, తెలంగాణ వచ్చిన తర్వాత వారి సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కరణ కోసం డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ పనిచేస్తుందని తెలిపారు. విద్యార్థి సంఘం స్థాపించినది మొదలు ఇప్పటివరకు అనేక విజయాలు పోరాడి సాధించుకున్నవే అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఒకటి లేదా రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయిన వేలాదిమంది విద్యార్థులకు జీవితం నిస్తూ డిప్లొమా సర్టిఫికెట్ ఇచ్చేలా అవార్డు ఆఫ్ డిప్లొమా ను 2020లో పోరాడి సాధించిందన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మిగిలిపోయిన సీట్లకు పోరాటం చేసి స్పాట్ అడ్మిషన్ పెట్టించడం జరిగిందన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం యూనివర్సిటీలలో బీటెక్ సీట్లు పెంపుకై పోరాడి సాధించిందన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇనిస్ట్రాంట్ పరీక్ష విధానంను పోరాడి సాధించిందన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్స్ ను పోరాటం చేసి సాధించిందన్నారు.



పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర స్థాయి క్రీడలను నిర్వహించేందుకు కృషి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సుద్దాల మాజీ యువ సర్పంచ్ కచ్చకాయల బాల్ రెడ్డి, సుద్దాల మాజీ ఎంపీటీసీ ఎరవెల్లి రాజారావు అలియాస్ కామ్రేడ్ జనత రాజన్న, కాంగ్రెస్ యువ నాయకులు అవురం సురేష్ పటేల్, ఎరవెల్లి విజయ్ కుమార్, డిఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ ఇంచార్జ్ మాసం శ్యామ్, శతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ బొజ్జ రాకేష్ ముదిరాజ్, ఎంజీయూ ఇంచార్జ్ టేకుమల్ల ప్రదీప్ కుమార్, డిఎస్ఎఫ్ రాజన్న, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నాగునూరి హరీష్ కుమార్, కాంగ్రెస్ జిల్లా మహిళ నాయకురాలు అరుణ పటేల్, మహ్మద్ సోహెల్, నాయకులు శివ కుమార్, అరవింద్, వంశీ, నీతిన్, సాయి కిరణ్, మాసం సల్మాన్, మనోహర్, పొన్నులు తదితరులు పాల్గొన్నారు.

# తమ వ్యక్తిగత భద్రత కోసం హెల్మెట్ ధరించాలి

## ట్రాఫిక్ నార్త్ జోన్ ఏసీపీ శంకర్ రాజు





**హైదరాబాద్ : జనవరి 16,**
తమ వ్యక్తిగత భద్రత కోసం హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ నార్త్ జోన్ ఏసీపీ శంకర్ రాజు అన్నారు. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా గురువారం ఆయనతో పాటు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ త్రిముల్గేరి , మధుబాబు, ఎస్ఐ శ్రీకాంత్ తమ సిబ్బందితో కలిసి తిరుమలగిరి సర్కిల్ నందు ప్రయాణికులకు హెల్మెట్ ధరించడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హెల్మెట్‌లు ధరించే ద్విచక్ర వాహనదారులకు పుష్పగుచ్ఛాలు అందజేసి ప్రశంసించారు. పిలియన్ రైడర్‌లు కూడా అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాన్ని నాలుగవ స్థంభం అయినటువంటి ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా వ్యక్తులకు హెల్మెట్‌లను పంపిణీ చేసి హెల్మెట్ ధరించాలని వారిని అభ్యర్థించారు . ప్రతి సంవత్సరం సగటున 44 శాతం మంది ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు కావున ప్రతి పౌరుడు విధిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. పౌరులు హెల్మెట్ ధరించి మిమ్మల్ని మీరు రక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ డయాలిసిస్ సెంటర్ ప్రారంభం




**మేడ్చల్ : జనవరి 16,** మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని మేడ్చల్ నందు సామాజిక ఆరోగ్య కేంద్రం లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ డయాలిసిస్ సెంటర్‌ను మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి లు పాల్గొని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ డయాలిసిస్ సెంటర్ ప్రారంభంతో మేడ్చల్ , పరిసర ప్రాంతాల ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డా. టి. రఘునాథ్ స్వామి, డిప్యూటీ జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారి డా. శోభ రాణి, హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. గురు భార్గవ్ , స్థానిక ప్రజాప్రతినిధులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అధునాతన సాంకేతికతలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి

## హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్




**హైదరాబాద్ : జనవరి 16,** అధునాతన సాంకేతికతలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ స్టాల్ ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ తెలిపారు. గురువారం ట్రాఫిక్ భద్రత, మహిళల భద్రత , సైబర్ క్రైమ్‌లపై అవగాహన కల్పించేందుకు నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో హైదరాబాద్ సిటీ పోలీస్ స్టాల్స్‌ను ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు హైదరాబాద్ అదనపు పోలీసు ట్రాఫిక్ కమిషనర్ పి.విశ్వ ప్రసాద్, ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి సురేందర్ రెడ్డి ఇతర సభ్యులు పాల్గొన్నారు. హైదరాబాద్ సిటీ పోలీసులు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ,











ఇతర ముఖ్యమైన సేవలకు ఉపయోగించే. ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో సందర్శకులను ఆకర్షిస్తున్న ఈ ఎగ్జిబిషన్ చారిత్రక ప్రాధాన్యతను పోలీస్ కమిషనర్ హైలైట్ చేశారు. ఈ పోలీసు ఎగ్జిబిషన్‌ను ప్రజలు ముఖ్యంగా తమ పిల్లలతో సందర్శించి ట్రాఫిక్ భద్రత , ట్రాఫిక్ నియమాలను పాటించడంపై అవగాహన పెంచుకోవాలని కోరారు. రోడ్డు భద్రతా విద్యను చిన్న వయస్సులోనే ప్రారంభించాలని ఉద్ఘాటించారు. 45 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ రద్దీ , సాధారణ ట్రాఫిక్‌ను నిర్వహించడంలో ట్రాఫిక్ పోలీసు అధికారుల కృషిని కమిషనర్ అభినందించారు. కమీషనర్ తన ప్రసంగంలో, పోలీస్ స్టాల్ కోసం స్థలాన్ని అందించినందుకు ఎగ్జిబిషన్ సొసైటీకి కృతజ్ఞతలు తెలిపారు , విద్యా కార్యక్రమాలను నిర్వహించడంలో వారి చొరవను ప్రశంసించారు.



భవిష్యత్తులో ఎగ్జిబిషన్ సొసైటీకి మద్దతు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ అడిషనల్ సీపీ ట్రాఫిక్ విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ కోటి మందికి పైగా జనాభా ఉన్న హైదరాబాద్ లో అందరికి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని చెప్పలేము.

ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో డీసీపీ ట్రాఫిక్–బి.కె. రాహుల్ హెగ్డే, ట్రాఫిక్ డీసీపీ ఎన్.. అశోక్ కుమార్, ట్రాఫిక్– డిసిపి ఆర్.వెంకటేశ్వర్లు, , సైబర్ క్రైమ్స్ డిసిపి డి..కవిత, మహిళా భద్రత వింగ్ డిసిపి లావణ్య, రామదాస్ తేజ డీసీపీ ట్రాఫిక్–,ఎసీఎస్పీ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్లు , ఇతర అధికారులు , ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఛలో మానుకోటకు ఉద్యమకారులు తరలిరావాలి

**ఉద్యమ కారుల ఆత్మ గౌరవ యాత్రను విజయవంతం చేయాలి**

**టఫ్ మండల అధ్యక్షులు ఎండీ అన్వర్,పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్**




**వర్ధన్నపేట,16జనవరి,:** ఛలో మానుకోట సభకు ఉద్యమకారులు తరలిరావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎండీ అన్వర్,పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్,జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్ లు కోరారు.గురువారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టఫ్ మండల అధ్యక్షులు ఎండీ అన్వర్,పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్,జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్ లుమాట్లాడారు.ఈ నెల 19 వ తేదిన మానుకోటలో జరిగే ఉద్యమకారుల ఆత్మ గౌరవ యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారులపై సీమాంధ్రులు చేసిన దాడిని తిప్పి కొడుతూ తెలంగాణ మానుకోట రాళ్ళ రుచి చూపించిన నాటి తెలంగాణ ఉద్యమకారుల స్ఫూర్తి ని పోరాట పటిమను గుర్తు చేసుకుంటూ అంతా ఐక్యంగా ఆత్మగౌరవం,సంక్షేమం,కోసం మానుకోటకు తరలిరావాలన్నారు.ఈ నెల 19 వ తేదీ ఉదయం 10 గంటలకు అనంతారం వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి మానుకోటలోని అమరవీరుల స్థూపం వరకు పాదయాత్రగా చేరుకొని అమరవీరులకు నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఉద్యమకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామని,జార్కండ్ తరహాలో పెన్షన్ 25000 వేలు అందజేస్తామని చెప్పిన హామీలను తుచా తప్పకుండ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు బొజ్జ ప్రభాకర్,మాడిశెట్టి లక్ష్మణ్,వన్నాల శ్రీనివాస్, ఆరెల్లి కుమారస్వామి,చిదురాల కేదారి,విలాసారపు వెంకట్,షబ్బీర్,సాయన్న,కన్నం కుమారస్వామి, రమేష్ బానోతు,గోధుమల విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

# చర్ల సీఐ రాజు వర్మ ను సత్కరించిన ఆదివాసీ నాయకులు



**చర్ల, జనవరి 16**

గురువారం నాడు చర్ల పోలీస్ స్టేషన్ లో ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ, జేఏసీ సభ్యులు, చర్ల సిఐ రాజువర్మ ని, మర్యాదపూర్వకంగా కలిసి నూతన డైరీని అందించి సాలువాతో సత్కరించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి, ఏజెన్సీలో ఆదివాసిలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఇర్పా ప్రకాష్ స్టూడెంట్ ఆర్గనైజేషన్, జేఏసీ జీఎస్ పి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వర ప్రసాద్, బీరబోయిన శేఖర్, బీరబోయిన శంకర్, మడకం రామ్, సీనియర్ ఆదివాసి నాయకులు తోలే మల్లయ్య, పదం బాబు, ఈర్ప అరుణ్ పాల్గొన్నారు.

# బిజెపి భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కౌన్సిల్ సభ్యులుగా బాబా పాహిం



**చర్ల, జనవరి 16 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ మెంబర్ గా చర్ల మండలానికి చెందిన బాబా పాహిం ని బిజెపి రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా బాబా పాహిం మాట్లాడుతూ పార్టీ నన్ను గుర్తించి నాకు అప్పగించిన ఈ బాధ్యతను, పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లి పార్టీని బలోపేతం చేయడంలో నా వంతు కృషి చేస్తాను అని అన్నారు. అదేవిధంగా తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి, పార్టీ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, మండల స్థాయి సీనియర్ నాయకులకు, తోటి కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

# నకిలీ మీసేవ వెబ్ సైట్ పట్ల జాగ్రత్త

**జిల్లా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సమాజి దేవేందర్.**



**ములుగు ప్రతినిధి జనవరి 16** ప్రభుత్వం కొత్త మీసేవ సెంటర్లను ఏర్పాటు చేయబోతుందని, అందుకు మీసేవ వెబ్ సైట్ లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని వస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ గురువారం

ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే మీసేవ సెంటర్ నిర్వాహణ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సందేశం పంపుతూ మోసగాళ్లు నకిలీ మీసేవ పోర్టల్ ను కూడా రూపొందించారని తెలిపారు. ఆ పోర్టల్ లో నమోదు చేసుకోవాల్సిందిగా సందేశం పంపుతున్నారని, ఈ విషయమై కేసు నమోదై దర్యాప్తు జరుగుతోందని, నకిలీ వెబ్ సైట్ ను బ్లాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ నకిలీ వెబ్ సైట్ కి ఎలాంటి వ్యక్తిగత సమాచారమూ ఇవ్వవద్దని, డబ్బులు చెల్లింపు చేసి మోసపోవద్దని ఆయన తెలిపారు.

# నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఏరియా కమిటీ సభ్యురాలి లొంగుబాటు



**చర్ల, జనవరి 16 :** గురువారం నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ కేర్లపాల్ (ధర్బా డివిజనల్ కమిటీ, చత్తీస్ఘడ్) ఏరియా కమిటీ సభ్యురాలయిన కలుము పాయికి, 28 సంవత్సరాలు, పాల్యా గ్రామం, పుల్బగాడె పోలీస్ స్టేషన్ పరిధిలోని, సుక్మా జిల్లా,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవడం జరిగింది.కలుము పాయికి 2009వ సంవత్సరంలో కేర్లపాల్ ఏరియా కమిటీలోని ములేర్ ఆర్పిసి నందు మిలిషియా సభ్యురాలిగా నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీలో చేరి, 2012 సంవత్సరంలో కేర్లపాల్ ఏరియా కమిటీ సభ్యుడు, ఎల్ ఓ ఎస్ కమాండర్ అయిన రమేష్ ఆధ్వర్యంలో దళసభ్యురాలిగా పదోన్నతి పొంది 2015 జూన్ నెల వరకు సింగిల్ షాట్ రైఫిల్ తో అక్కడ పనిచేసింది. అనంతరం కేరపాల్ ఎల్ ఓ ఎస్ డిప్యూటీ కమాండర్ గా 2017 వరకు పనిచేసారు. అనంతరం కేర్లపాల్ ఎల్ ఓ ఎస్, జన్ మిలీషియా కమాండర్ గా పనిచేసే. అనంతరం 2020 లో ఏరియా కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొంది మిలీషియా కమాండర్ ఎన్నికయి,కలుము పాయికి జూన్ 2021లో కేర్లపాల్ ఏరియా కమిటీ సభ్యుడైన మడవి భీమ అలియాస్ మోహన్ ను డివిజనల్ కమిటీ సభ్యుడైన జగ్గూ ఆధ్వర్యంలో గొంగే అటవీ ప్రాంతంలో వివాహం చేసుకొని. అగ్రనాయకుల ఆదేశాల మేరకు పలు విధ్వంసకర ఘటనలలో పాల్గొనడం జరిగింది. ఈమెపై 04 లక్షల రూపాయల రివార్డ్ కలదు.

గత కొన్ని రోజులుగా మావోయిస్టులకు, పోలీసులకు మధ్య జరుగుతున్న ఎదురుకాల్పుల ఘటనలు మరియు తాను పనిచేసే ప్రాంతంలో కొత్తగా పోలీస్ క్యాంపుల ఏర్పాటు చేయడంతో పాటు తన ఆరోగ్యం సహకరించకపోవడం, తన స్వార్థ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు తమపై చూపుతున్న వివక్షను గ్రహించి మావోయిస్ట్ పార్టీని వీడి పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. అదేవిధంగా గత కొంతకాలంగా లొంగిపోయిన మావోయిస్టు పార్టీ నాయకులు మరియు సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం తరపున జిల్లా పోలీసులు కల్పిస్తున్న సౌకర్యాలకు కూడా ఆకర్షితురాలయ్యి జనజీవన స్రవంతిలో కలిసి మెరుగైన జీవితం గడపాలని నిశ్చయించుకొని లొంగిపోవడం జరిగింది.లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గానీ, స్వయంగా గానీ తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్లో లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద గానీ సంప్రదించగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.లొంగిపోయే దళసభ్యులకు జీవనోపాధి,పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుంది అని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# కడిగిన ముత్యంలా కేటీఆర్ బయటకు వస్తారు : మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**హైదరాబాద్, జనవరి 16 :** కావాలనే ఫార్ములా-ఈ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ను ఇరికించాలని సీఎం రేవంత్రెడ్డి ప్రయత్నిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కడిన ముత్యంలా బయటకు వస్తారని రవిశంకర్ తెలిపారు. ఎన్ని చిల్లర కేసులు, బురదజల్లే కార్యక్రమాలు చేపట్టినా ఏమీ చేయలేరన్నారు. కేటీఆర్, హరీశ్రావు గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యానికి లేదని పేర్కొన్నారు. నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి రైతులకు నీళ్లందించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈడీ కార్యాలయం వద్ద అరెస్టు చేసిన పలువురు బీఆర్ఎస్ నేతలను కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్కు తరలించారు. వారిలో పల్లెరవికుమార్ గౌడ్, క్రిశాంక్, సుమిత్రానంద్, పావని గౌడ్, కీర్తిలత గౌడ్, తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ నేతలను ఇబ్బందిపెట్టడమే సీఎం రేవంత్రెడ్డి పని

**పథకాలను అమలు చేయటమే డైవర్షన్ పాలన : కౌశిక్రెడ్డి**

**కరీంనగర్, జనవరి 16:** సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నేతలను వేధించడమే పనిగా పెట్టుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎక్కడికిపోయాయని ప్రశ్నించారు. హామీల అమలు ఎక్కడ అని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్లో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రైతు భరోసా, రైతుబీమా పథకాలు ఎక్కడ అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. అక్రమ కేసులతో కేటీఆర్ను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ఫార్ములా-ఈ రేసు నిర్వహణకు ప్రపంచ దేశాలు పోటీపడతాయని చెప్పారు. దేశంలోని ఎన్నో రాష్ట్రాలు రేసు నిర్వహణకు పోటీపడ్డాయి. కేటీఆర్ ఎంతో కష్టపడి హైదరాబాద్లో ఈ రేసును నిర్వహించారని తెలిపారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచితే కేసులు పెడతారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలనను మరిపిస్తున్నారని మండిపడ్డారు. ఫార్ములా-ఈ రేస్ నిర్వహణతో టెస్లా వంటి ఎన్నో పెద్ద కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయని చెప్పారు. ఓటుకు నోటు కేసులో దొంగ కాబట్టి.. రేవంత్ అందరూ దొంగలే అనుకుంటున్నారని విమర్శించారు. అవినీతి అనేదే లేనప్పుడు ఈడీ కేసు ఎలా పెడుతుందన్నారు. ఒకసారి తెలంగాణ ప్రజలు ఆలోచించాలని కోరారు. తెలంగాణలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని చెప్పారు. కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీశ్రావులను అరెస్టు చేసి రాష్ట్రాన్ని దోచుకోవాలని రేవంత్ చూస్తున్నారని ఆరోపించారు. సంజయ్ కుమార్ కోట్లాది రూపాయలకు అమ్ముడు పోయాడని, అందుకే నీది ఏ పార్టీ అని అడిగానని చెప్పారు. మా బట్టలు విప్పుతామంటే ఊరుకోవాలా అని ప్రశ్నించారు. సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీలో లేకుంటే వార్డు మెంబర్గా కూడా గెలవడంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. కరీంనగర్ సమీక్ష సమావేశంలో మంత్రుల ఆదేశాల మేరకు ఎమ్మెల్యేనైన తనను అంతా బెదిరించారని చెప్పారు. కరీంనగర్ ఆర్డీవో ఎవరో తనకు తెలియదని, ఆయన తనపై ఎలా కేసు పెడతారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గతంలో మంత్రి డీకే అరుణని తిట్టలేదా, జూపల్లి కృష్ణారావుని నోటికొచ్చినట్లు మాట్లాడితే ఆయనపై కేసు పెట్టారన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమారే తనపై దాడి చేశాడన్నారు. సమావేశంలో తనది కాంగ్రెస్ పార్టీ అని అధికారుల సమక్షంలో చెప్పిన సంజయ్ కుమార్ను డిస్ క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు. తనపై ఎలాంటి క్రిమినల్ కేసు, ల్యాండ్ గ్రాబింగ్ కేసులు లేవని, పీడీ యాక్ట్ ఎలా పెట్టాలని చూస్తున్నారని ప్రశ్నించారు. ఒకవేళ పెట్టాలనుకుంటూ రేవంత్ రెడ్డితో మొదలు పెట్టాలన్నారు. 13 నెలల్లో అక్రమ అరెస్టులు తప్ప రేవంత్ రెడ్డి రాష్ట్రంలో చేసిందేమీ లేదని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఒక్క హామీ నెరవేర్చకుండా 13 నెలలుగా రేవంత్ సర్కార్ కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. అవినీతే లేని ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని చెప్పారు.

# ప్రధానికి కృతజ్ఞతలు చెబితే ఆయనకు ఎందుకు అభ్యంతరం

**ఎంపీ అరవింద్పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం**

**ఖమ్మం, జనవరి 16 :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు ఏర్పాటుపై తెలంగాణ మంత్రిగా ప్రధాని మోదీకి కృతజ్ఞతలు చెబితే అరవింద్కు అభ్యంతరం ఎందుకని ప్రశ్నించారు. తన రాజకీయ జీవితంపై అరవింద్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై అరవింద్ దిగజారి మాట్లాడుతారని ఊహించలేదని విమర్శించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో మంత్రి తుమ్మల పర్యటించారు. బుధవారం రాత్రి అగ్నిప్రమాదంలో దగ్ధమైన పత్తి బస్తాలను పరిశీలించారు. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్లో కరెంట్ షార్ట్ సర్క్యూట్ జరిగిన తర్వాత సిబ్బంది నిర్లక్ష్యం చేయడంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్కెట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఎపి బనకచర్లపై తెలంగాణ అభ్యంతరాలు

**ముందస్తు సమాచారం ఇవ్వక పోవడంపై ఆగ్రహం**

**మరోమారు రెండు రాష్ట్రాల మధ్య పెరగనున్న వైరం**

**విజయవాడ,జనవరి16:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వంతీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దీన్ని వ్యతిరేకిస్తూ ఏపీతోపాటు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయాలని నిర్ణయించింది. విభజన చట్టం ప్రకారం ఏదైనా నదిపై ప్రాజెక్టు నిర్మించాలంటే పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలని, అయితే అది ఇవ్వకుండానే ప్రాజెక్టు ప్రకటన చేశారని తెలంగాణ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణ, ఏపీ ప్రభుత్వాల మధ్య తాజా వివాదానికి కారణమయ్యేలా ఉంది. దీనిపై పోరాటం చేయాలని రేవంత్ రెడ్డి సర్కారు నిర్ణయించింది. నదుల అనసంధానం చేస్తామని ఇప్పటికే ప్రటించిన చంద్రబాబు ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును ప్రకటించారు. తమను సంప్రదించకుండా ఇలా ప్రాజెక్టు ప్రకటించడంపై అప్పట్లోనే అభ్యంతరం వ్యక్తం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దీనిపై కేంద్ర స్థాయిలో పోరాటానికి సిద్ధమైంది. ఏపీ చేపట్టే నదుల అనుసంధాన ప్రాజెక్ట్ బనకచర్లపై అభ్యంతరం చెబుతూ కేంద్ర జల్శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి, గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ఘాటైన లేఖ రాయాలని అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాజెక్టును తెలంగాణ ఎందుకు అభ్యంతరం చెబుతోంది... అనే వివరాలు తెలియజేస్తూ లేఖలు రాయాలని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా, ఏ నదిపైనైనా ప్రాజెక్టు చేపడితే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ సహా పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలని ఏపీ పునర్విభజన చట్టం స్పష్టం చేస్తోందని అంటోంది తెలంగాణ. ఇదే విషయాన్ని లేఖలో రాయాలని నిర్ణయించారు. బుధవారం నీటి పారుదల శాఖపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి బనకచర్లపై అభ్యంతరం తెలియజేస్తూ లేఖ రాయాలని అధికారులు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. కృష్ణా నదీ జలాల విషయంలో కూడా రాజీ పడే ప్రసక్తి వద్దని సూచించారు. ట్రిబ్యునల్స్లో గట్టి వాదనలు వినిపించాలని స్పష్టంచేశారు. ఐఎస్ఆర్డబ్ల్యూడీఏ-1956 సెక్షన్ 3 ప్రకారం జలాలు కేటాయించేలా వాదించాలన్నారు.

# గోపన్ స్వామి సజీవ సమాధి

**కోర్టు ఉత్తర్వులతో శవం బయటకు తీసిని పోలీసులు**

**తిరువనంతపురం,జనవరి16:** కేరళ రాజధాని తిరువనంతపురంలో గోపన్ స్వామి అనే వ్యక్తి జీవ సమాధి అంశం వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. ఆ సమాధిని తవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడంతో పోలీసులు సమాధిని తవ్వి ఆయన మృతదేహాన్ని వెలికితీశారు. సమాధి వద్దకు ఉదయం 7 గంటల సమయంలో చేరుకున్నామని.. దానిని తవ్వడాన్ని కుటుంబసభ్యులు తీవ్రంగా వ్యతిరేకించడంతో భారీ భద్రత నడుమ కాంక్రీటుతో నిర్మించిన గోపన్ స్వామి సమాధిని తవ్వామని పోలీసులు పేర్కొన్నారు. లోపల ఆయన మృతదేహం ధ్యాన స్థితిలో ఉందని.. ఛాతి వరకు పూజా సామగ్రి నింపి ఉందని తెలిపారు. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం తిరువనంతపురంలోని మెడికల్ కాలేజీకి తరలించినట్లు పేర్కొన్నారు. గోపన్ స్వామి అలియాస్ మణ్యన్ జీవ సమాధి అయ్యారని కొన్నిరోజుల క్రితం ఆయన కుటుంబీకులు పోస్టర్లు ప్రచురించారు. బంధువులు, స్థానికులకు తెలియకుండా అతన్ని నెయ్యటింకరలోని ఓ దేవాలయం సమీపంలో పూడ్చిపెట్టడంతో ఆయన మృతిపై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే ఎవరూ చూడకుండా తనను సమాధి చేయాలని గోపన్ చెప్పినట్లు ఆయన కుమారులు సనందన్, రాజేశన్ పేర్కొన్నారు.

# బొగ్గు కుంభకోణం కేసు నుంచి తప్పుకున్న జడ్జి జస్టిస్ కేవీ విశ్వనాథన్

**న్యూఢిల్లీ,జనవరి 16:** బొగ్గు కుంభకోణంపై నమోదు అయిన కేసులపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఆ కేసుల్ని విచారిస్తున్న ధర్మాసనం నుంచి సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ కేవీ విశ్వనాథన్ తప్పుకున్నారు. ఓ కేసులో తాను లాయర్గా వాదించినట్లు ఆయన పేర్కొన్నారు. బొగ్గు స్కామ్పై కేసుల విచారణకు కొత్త ధర్మాసనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. సుప్రీం ధర్మాసనంలో జస్టిస్ సంజయ్ కుమార్ కూడా ఉన్నారు. ఫిబ్రవరి 10వ తేదీ నుంచి జరిగే విచారణల కోసం కొత్త త్రిసభ్య ధర్మాసనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా వెల్లడించారు. బొగ్గు కుంభకోణాలపై హైకోర్టుల్లో విచారణ చేపట్టరాదు అని గతంలో సుప్రీం పేర్కొన్నది.

## పంటకు సాగు లేని భూములు తనిఖీలు



**ఓదెల : జనవరి 16 :**తెలంగాణ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం రోజున,ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న నాలుగు పథకాల లో భాగంగా,రైతు భరోసా పథకం లో భాగంగా,సాగులో లేనటువంటి భూములను, రెవెన్యూ అధికారులు బృందాలు గా ఏర్పడి కోలనూర్,ఓదెల, కనగర్తి,గుంపుల, పోత్కపల్లి, వివిధ గ్రామాల్లో పంట సాగు కి యోగ్యం కానీ భూములను తనిఖీలు నిర్వహించారు. సంబంధిత అధికారులు మాట్లాడుతూ , సాగు కు యోగ్యం కానీ రాళ్ళు, రప్పలు, రోడ్స్,గుట్టలు, నాలలు,వంటి సాగు యోగ్యం కానీ భూముల గుర్తింపు చేస్తున్నామన్నారు. 20 వ తేదీ వరకు వివిధ గ్రామాల్లో సాగు కి యోగ్యం కానీ భూముల గుర్తింపు చేయటం,21 వ తేది నుండి 24 వ తేది వరకు గ్రామ సభల్లో సమావేశం నిర్వహించి, గ్రామ సభ ఆమోదం తరువాత, ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి జెడ్పి సీఈవో, తాసిల్దార్ యాకయ్య,మండల వ్యవసాయ అధికారి భాస్కర్ , తనిఖీల బృందం, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



**ఓదెల : జనవరి 16 :**పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లోని ఇందుర్తి గ్రామములో మెడికవర్ హాస్పిటల్ సహకారముతో,హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగి ంది. ఈ సందర్భంగా గ్రామములోని ప్రజలకు ఉచితంగా, బీపీ, షుగర్ గుండె,సంబంధిత పరీ క్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంనకు గ్రామములో సుమారుగా 100 మంది ప్రజలు హాజరై ఈ సేవలను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, పూసాల తిరుపతి వినియోగించుకున్న, ప్రజలందరికీ అందరికి కృతజ్ఞతలు తెలిపాడు.

## సమాచార హక్కు రక్షణ చట్టం-2005 ఆర్టిఐ లైవ్, ఆర్టిఐ నిఘా న్యూస్ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

### క్యాలెండర్ ఆవిష్కరించిన చెన్నారావుపేట తాసిల్దార్ ఫణికుమార్ మరియు నెక్కొండ డిప్యూటీ తహసీల్దార్ రవి





**నర్సంపేట నియోజకవర్గం: 16 జనవరి**
వరంగల్ జిల్లా, నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట, నెక్కొండ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యాల్లో ఆర్టీఐ సంస్థ, ఆర్టిఐ లైవ్, ఆర్టిఐ నిఘా న్యూస్ క్యాలెండర్ గురువారం చెన్నారావుపేట తాసిల్దార్ ఫణికుమార్, నెక్కొండ డెప్యూటీ తహసీల్దార్ రవి ఆవిష్కరించారు. సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీ, ఆర్టిఐ లైవ్, నిఘా న్యూస్ ద్వారా ప్రజలకు సమాచార హక్కు చట్టం-2005 పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సామాన్య పౌరుడికి అందాల్సిన సమాచారాన్ని అందేలా సహకరిస్థాయని , ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఆర్టిఐ మీడియా కీలకపాత్ర పోషిస్తుందని, ప్రతి గ్రామాల్లో సహ చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని సొసైటీ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లేపు ప్రణీత్, సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వర్ధన్నపేట డివిజన్ ప్రెసిడెంట్ ఎద్దు రాహుల్, ఆర్టీఐ ఆక్టీవిస్ట్ ధమసని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలోని స్మశాన వాటిక బోర్ మోటార్ సంబంధించి స్టార్టర్ చోరీ



**చెన్నారావుపేట: 15 జనవరి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామంలో నర్సరీకి నీటి సరఫరా చేసే స్మశాన వాటిక బోర్ మోటార్ సంబంధించి స్టార్టర్ గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారు.వివరాల్లోకి వెళితే బుధవారం ఉదయం నర్సరీలోని మొక్కలకు నీరు సరఫరా చేయడానికి వెళ్లిన గ్రామపంచాయతీ సిబ్బంది బోర్ మోటార్ ఆన్ చేయడానికి స్టార్టర్ వద్దకు వెళ్లేసరికి స్టార్టర్ మోటర్ చోరీకి గురైందని తెలిపారు. ఈ ఘటనపై కోనాపురం గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి వికాస్ గురువారం స్థానిక చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి, గ్రామంలో ఇంకోసారి ఇలాంటి చోరీలు జరగకుండా చూడాలని మరియు నిందితుడుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## కమ్మర్పల్లి గ్రామం లో గ్రామపంచాయతీ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్విజేతలకు బహుమతులు ప్రదానం



**దహెగాం :జనవరి 16,:**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజ కవర్గందహెగాం మండలంలోని కమ్మర్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ స్థాయిలో మాజీ జడ్పీటీసీ సుజాత బాలు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కమ్మర్పల్లి గ్రామం ఏ టీం జట్టు విన్నర్ గా ,బి టీం జుట్టు రన్నరప్ గా నిలిచాయి. గెలిచిన విజేతలకు దహెగాం మండల భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు, సుంకరి బాపు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యువకులు పెద్దలు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేసేందుకు సిపిఎం రాష్ట్ర మహాసభల్లో ఉద్యమాల రూపకల్పన

**జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి లో జరుగు సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు జయప్రదం చేయండి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపు**



**సూర్యాపేట : జనవరి 16, :** రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయడం కోసం జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరగనున్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలలో ఉద్యమ కార్యాచరణ రూపొం దించ నున్నామని, ఆ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి తెలిపారు.జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న సిపిఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ ను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎం.వి.ఎన్ భవన్లో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ నాలుగు రోజులపాటు సంగారెడ్డిలో జరగనున్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొ ంటున్న సమస్యలపై చర్చించి ఉద్యమాలు రూపొందించనున్నట్లు తెలిపారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుస రిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి పోరాటాలు తీవ్ర తరం చేస్తామని అన్నారు.సంవత్సర క్రితం దేశవ్యాప్తంగా రైతా ంగం చేసిన పోరాట ఫలితంగా పంటలకు మద్దతు ధర కల్పి స్తామని చెప్పి మోడీ మాట తప్పిందన్నారు. పంటలకు మద్దతు ధర కల్పిస్తామని చెప్పిన హామీని అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా రైతు నాయకుడు దల్లేవాల్ ఢిల్లీలో గత 50 రోజు లుగా నిరాహార దీక్ష చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతులు చేస్తున్న ఉద్యమాలను నిరవధిక నిరాహార దీక్షలను పగడం చేయాలని భగ్నం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందే తప్ప రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆరోగ్యాన్ని కాపాడాలని ఆలోచన లేకపోవడం దుర్మార్గం అన్నారు.కార్మిక హక్కులను హరించే విధంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేబర్ కోడులు అమలు చేయడం మూలంగా కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు. దేశంలో కులాల,మతాల మధ్య వైశామ్యాలు సృష్టిస్తూ మోడీ కేంద్రంలో పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చివేసి మనువాదాన్ని అమలు చేయాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలపై, దళితులపై దాడులు, హత్యలు,దౌర్జన్యాలు,హింస పెరిగిందని వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు.దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తూ అభ్యుదయ వాదులు, మేధా వులు, జర్నలిస్టులు,వామపక్ష వాదులపై తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగిస్తూ అక్రమ కేసులు బనాయించి జైళ్లలో పెడుతున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు ఉచిత బస్సు మినహా మరే పథకం కూడా సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు.ఈ నెల 26 నుండి నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం పారదర్శకంగా సర్వే నిర్వహించి అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు.రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి 15000 రూపాయలు ఇస్తామని చెప్పి 12000 ప్రకటించడం సరికాదన్నారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించాలని అన్నారు.షరతులతో సంబంధం లేకుండా భూమిలేని నిరుపేదలందరికీ 12 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో మూడేండ్ల పాటు ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలను సమీక్ష చేసుకొని భవిష్యత్తులో ప్రజలకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలను రూపొందించడం కోసం జరగనున్న సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల సందర్భంగా ఈనెల 25వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో భారీ ప్రజా ప్రదర్శన,బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్,బీవీ రాఘవులు హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా జరుగు బహిరంగ సభకు కార్మిక వర్గం,వ్యవసాయ కూలీలు,రైతాంగం,మహిళలు యువకులు,విద్యార్థులు మేధావులు వేలాదిగా హాజరై బహిరంగ సభ జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు కొలిశెట్టి యాదగిరిరావు ములకలపల్లి రాములు, కోట గోపి చెరుకు ఏకలక్ష్మి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్,ఎలుగురి గోవిందు, మద్దెల జ్యోతి కొప్పుల రజిత సిపిఎం జిల్లా నాయకులు చినపంగి నరసయ్య, మేకనబోయిన సైదమ్మ సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి సాయికుమార్, టూ టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి సూర్యాపేట మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పనిచేస్తు ఏ.ఎస్సై నుంచి ఎస్సైలుగా పదోన్నతి పొందిన పలువురు పోలీస్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా :**
ఆసిఫాబాద్ జిల్లాలో పదోన్నతి పొందిన ఎస్సై లకు పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగు తాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ, ప్రజల మన్నన లు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. గురువారం రోజున జి ల్లా పోలీస్ కార్యాలయంలో పలు పోలీస్ స్టేషన్లో ఎ ఎస్సై లు గా పనిచేస్తు, ఎస్సై లుగా పదోన్నతి పొందిన ముగ్గురు పోలీ స్ అధికారులను జిల్లా ఎస్పీ స్టార్ లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పని చేసి ప్రజల యొక్క మన్ననలు పొందే విధంగా పని చేయాలి అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధి తులతో మర్యాద పూర్వకంగా ఉంటూ, వారి యొక్క సమస్యల అడిగి తెలుసుకొని బాధితులకు సరైన న్యాయం జరిగే విదంగా పనిచేయాలని అన్నారు. అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని, దానిని పెంపొందే దిశగా పనిచేసి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. అదేవిధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించే వారికి పోలీస్ శాఖలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందని తెలియజేశారు.పదోన్నతి పొందిన వారిలోజాడే శ్యామ్ రావు ఎ ఎస్సై వాంకిడి పీఎస్,బి యాదగిరి ఎస్సై సిర్పూర్ టౌన్ పీఎస్, జి లక్ష్మణ్ ఏఎస్ఐ రెబ్బెన పీఎస్,పై ముగ్గురు 1989 సంవత్సరంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సివిల్ కానిస్టేబుల్ గా భర్తీ అయి, 2012 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా, 2018 సంవత్సరంలో ఎ ఎస్సై గా పదోన్నతులు పొందుతూ జిల్లాలోని అనేక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెన్నారావుపేట ఎంపీడీవో కార్యాలయంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 క్యాలెండర్ ఆవిష్కరణ

### అదేవిధంగా ఆర్టిఐ లైవ్, ఆర్టిఐ నిఘా న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన వరంగల్ జిల్లా పరిషత్ సీఈవో రామ్ రెడ్డి



**చెన్నారావుపేట: 16 జనవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆర్టీఐ సంస్థ, ఆర్టిఐ లైవ్, ఆర్టిఐ నిఘా న్యూస్ క్యాలెండర్ ను వరంగల్ జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీవాణి ఆర్టీఐ సంస్థ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.వరంగల్ జిల్లా పరిషత్ సీఈవో రామ్ రెడ్డి మాట్లాడుతూ: సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సొసైటీ సామాన్య ప్రజలకు సహ చట్టాలపై కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తుందని, ప్రజా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఆర్టిఐ మీడియా ముందుంటుందని తెలిపారు.చెన్నారావుపేట స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీవాణి మాట్లాడుతూ: సమాచార హక్కు చట్టం-2005పై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి వారి హక్కులను తెలియజేయాలని, అలాగే వారి పరిధిలోని ప్రజా సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ సంస్థ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా పరిషత్ సీఈవో రామ్ రెడ్డి, చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీవాణి, సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెపు ప్రణీత్, సమాచార హక్కు రక్షణ చట్టం-2005 వర్ధన్నపేట డివిజన్ అధ్యక్షులు ఎద్దు రాహుల్, ఆర్టీఐ యాక్టివిస్ట్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో వివిధ కోర్సుల ప్రవేశ పరీక్షల తేదీలు ఖరార్!



**హైదరాబాద్ జనవరి 16, :**తెలంగాణ రాష్ట్రంలో నిర్వ హించనున్న వివిధ ప్రవేశ పరీక్షల తేదీలను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కీలక ప్రకటన చేసింది. 2025-26 విద్యాసంవత్స రంలో పలు కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను కూడా ఖరారు చేసింది. ఈ మేరకు పరీక్ష తేదీలను ఈరోజు ఉన్నత విద్యా మం డలి వెల్లడించింది.ఏప్రిల్ 29 నుంచి ఈఏపీసెట్ జరగనుంది. బీటెక్, ఫార్మ్ డీ, బీఈ, బీ ఫార్మసీ కోర్సు ల్లో ప్రవేశాలకు టీజీఈఏపీ సెట్, పరీక్షలను ఏప్రిల్, మే,లో జరుగనున్నాయి. ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సులకు పరీక్షలు ఏప్రిల్ 29, ఏప్రిల్ 30 తేదీల్లో, మే, 2 నుంచి 5వ తేదీ వరకు ఇంజినీరింగ్ కోర్సులకు కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించను న్నారు.టీజీ ఈసెట్ టీజీసెట్ ప్రవేశ పరీక్ష మే 12న టీజీ ఎడ్‌సెట్, జూన్ 1న టీజీ లాసెట్ టీజీ లాసెట్ , ఎల్ఎల్ఎం కోర్సులకు జూన్ 6, ఐసెట్ పరీక్షలను జూన్ 8, జూన్ 9 తేదీల్లో నిర్వహించనున్నారు. జూన్ 16 నుంచి 19 వరకు టీజీ పీజీఈసెట్ పరీక్షలను టీజీ పీఈసెట్ ప్రవేశ పరీక్షలను జూన్ 11 నుంచి జూన్ 14 వరకు నిర్వహించనున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం



**రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం - ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్**

**ములుగు జిల్లా,ఏటూరు నాగారం మండలం. జనవరి 16.**
: ఏటూరు నాగారం. మండలం.రోడ్డు ప్రమాదాల ను నివారించడంలో ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు.మండల కేంద్రంలో గురువారం బస్టాండ్ ఆవరణలో వాహనదారుల కు,ప్రయాణికులకు జాతీయ రోడ్డు భద్రత మహెూత్సవాల కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల భారీ నుండి తమను తాము రక్షించుకోవాలని సూచించారు. ప్రమాదకరమైన డ్రైవింగ్ ఎవరు కూడా చేయకూడదని. వాహనాలను ఓవర్టేక్ చేయకుండా నిదానమే ప్రధానం.. నిబంధనలు పాటించాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు వాహనదారులు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జన్మదిన వేడుక



**ములుగు జిల్లా మండలం తాడ్వాయి తేదీ, 16,01,2025 గురువారం** :ములుగు జిల్లాలోని సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలం గ్రామం కన్నెపల్లి ఊరటం కాలనీలో జన్మదిన వేడుక గొంది జోష్ణ తేదీ, 15,01,2025 బుధవారం ఉదయం పుట్టిన సందర్భముగా వేడుక జరుపుకోవడం జరిగింది గొంది జోత్స్న %ణ/శీ% లక్ష్మణ మూర్తి కన్నెపల్లి ఊరటం కాలనీలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది గొంది జోష్ణ తల్లిదండ్రులు మరియు అమ్మగారు అయ్యగారు కొత్తూరు సంఘస్తులు అందరు కలిసి మా అమ్మాయిని అందరు కలిసి నానమ్మలు బాబాయిలు, చిన్నమ్మలు పెద్దమ్మలు అన్నదమ్ములు అక్క చెల్లెలు అందరు కలిసి ఆశీర్వదించారు తదితరులు పాల్గొన్నారు

## షాద్ నగర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న కలశాలను పరిశీలించినా ప్రొఫెసర్ హరగోపాల్

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి పరిశీలించినా ప్రొఫెసర్ హరగోపాల్ పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి**

**కళాశాల నిర్మాణం పై హర్షం వ్యక్తం చేసినా ప్రొఫెసర్ హరగోపాల్**



**షాద్ నగర్ జనవరి16:**పేద విద్యార్థులకు చదువుకునేందుకు ఇంత పెద్ద ఎత్తున కలశాల నిర్మాణం చేపట్టడం హర్షించదగ్గ పరిణామం అని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం ఇంత పెద్ద ఎత్తున నిర్మించ తలపెట్టిన కార్యక్రమం నిరు పెద విద్యార్థులకు విద్యను అందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ చాలా మంచి కార్యక్రమం తీసుకున్నారని ఇలాంటి కలశాలలు నిర్మించడం వల్ల ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యను అందించినా వారిమి అవుతమని అన్నారు ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవ చారి కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## జైపాల్ రెడ్డి చిత్ర పటానికి ఘన నివాళి ప్రొఫెసర్ హరగోపల్ కు సన్మానం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్ జనవరి16:**షాద్ నగర్ క్యాంపు కార్యాలయంలో దివంగత కేంద్రమంత్రి సూదిని జైపాల్ రెడ్డి జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళు లర్పించిన ప్రొఫెసర్ హరిగో పాల్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల మూరు ఆధ్యాయన వేదిక కన్వీనర్ రాఘవచారి అనంతరం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రొఫెసర్ హరగోపాల్ ను తన గురువుగా భావించి పాదాభివందనం చేశారు ఎవరు ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన గురువులను మర్చిపోకూడదని అన్నారు.

## కొందుర్గు మండల్ చెక్కలోని గూడ గ్రామ ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిధి గా పాల్గొని బహుమతులు అందజేసిన

**తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి. జాతీయ బిసి సంక్షేమ సంఘం జి విజయ్ కుమార్**



**షాద్ నగర్ జనవరి16:** చెక్క లోని గూడ ప్రీమియర్ లీగ్ సీజన్ 4 కి మే మే టోస్ డొనేట్ కూడా ఇవ్వడం తో గ్రామస్థులు క్రికెట్ టీం ఆర్గనైజర్ క్యాపిటల్స్ గ్రామ పెద్దలు కలిసి సన్మానం చేసారు రాబోయే రోజుల్లో నేను క్రీడాకారులకు విద్యకు గ్రామ అభివృద్ధికి సహకరిస్తాను.ఈ కార్యక్రమంలో ఎన్ జంగయ్య జి ఆంజనేయులు చి నరేష్ యాదయ్య బి రాములు ఎన్ చిన్న నర్సింలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి



**-పాలకుర్తి :**జనగామ జిల్లా.పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి దేవరుప్పుల మండలంలోని వివిధ గ్రామాల్లో బాధిత మృతుల కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందిస్తూ వారికి చేయూతగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, మండల ప్రముఖులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాల్లు, తదితరులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు మద్దతు అందించేందుకు వారు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

### శంషాబాద్ ను మరింత అభివృద్ధి చేసుకుందాం

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ :**శంషాబాద్ మున్సిపాలిటీగా ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 200 కోట్ల రూపాయలతో శంషాబాద్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిం చడం జరిగి ందని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధి రాళ్లగూడ, ఇంద్రరెడ్డి నగర్ కాలనీలో రూ.70 లక్షల టియుఎస్ఐడిసి నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లా డుతూ.శంషాబాద్ మున్సి పాలిటీ ప్రజలకు అవసరానుగుణంగా మున్సిపాలిటీని అభివృద్ధి చేయడం జరుగు తుంద న్నారు.అనేక అభివృద్ధి పనులను చేపట్టి మున్సిపాలిటీని అన్ని రం గాల్లో ముందంజలో ఉంచడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కూడా పార్టీల కతీ తంగా మున్సిపల్ అభివృద్ధికి సమిష్టిగా పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ సుష్మా మహేం దర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, దూడల వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డిఎస్ రెడ్యా నాయక్



**:-దంతాలపల్లి :**మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం కుమ్మరి కుంట్ల గ్రామానికి చెందిన చిల్ల రామకృష్ణ, మమత ల కుమార్తె కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి కుమ్మరి కుంట్ల ఫంక్షన్ హాలులో హాజరై చిన్నారులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ డిఎస్ రెడ్యా నాయక్ ఓలాద్రి మల్లారెడ్డి మాజీ ఎంపీటీసీ దుబ్బాకుల వెంకన్న దుబ్బాకుల ఐలయ్య పులుసు చంద్రమౌళి యాఖుబ్అలి పాక ధర్మయ్య చామకూరి బిక్షం తాటి మాల అనంత రావు దుబ్బాకుల సత్తయ్య మద్దిరాల సత్తయ్య బూర చంద్రయ్య దుబ్బాకుల సురేష్ చామకూరి వెంకన్న

## ఘనంగా: కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి 83వ జయంతి వేడుకలు



**:-పాలకుర్తి :**జనగామ జిల్లా.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేం దర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి 83వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు.. అనంతరం వారు మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డి ప్రజాసేవా తత్పరత, పార్లమెంటరీ నైపుణ్యాన్ని ప్రశంసించారు.. వారి ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.. ఆయన విలు వలు, ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న కీలక నిర్ణయాలను కొనియాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, మహిళా నాయ ుకుంాలు బండి పెళ్లి మన్నెమ్మ, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణంలో అర్హత గల ప్రతి ఒక్కరికి పరిహారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల :**-జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో



భూములు కోల్పోయిన బాధితుల వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి పరిశీలించి కార్యాలయానికి వచ్చిన బాధితులతో మాట్లాడుతూ, జాతీయ రహదారి 163జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని, నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా త్వరగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టమ్మగుట్ట పై విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు పట్టించుకోని రెవిన్యూ శాఖ



**రాజేంద్రనగర్ :**రాజేంద్ర నగర్ సర్కిల్ బుద్వేల్ గ్రామంలోని కిష్టమ ్మగుట్ట పై విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. గతంలో మాజీ ప్రధాని దివంగత నేత ఇందిరా గాంధీ హయాంలో పేదలకు 100 గజాల చొప్పున పట్టాలను పంపిణీ చేసిన సంగతి విధితమే. అయితే ఆ పట్టాలను గత 40 సంవత్సరాల క్రితమే ప్రభుత్వం రద్దు చేసిన విషయం కూడా గుర్తేరుగాలి.అవే పట్టాలను ఆసరా చేసుకుని కొందరు వారికి ఇష్టానుసారంగా భారీ భవన నిర్మాణాలను చేపడుతున్నారు.మరి కొందరు ఆ పట్టాలను లక్షల రూపాయలకు అమ్ము కుంటున్నారు.ఈ నిర్మాణాలపై రాజేంద్రనగర్ రెవిన్యూ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టకుండా మౌనం ప్రదర్శిస్తున్నారని స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.100 గజాలు కాకుండానే ఎవరికి తోచిన విధంగా వారు 150,200,250 గజాల చొప్పున కబ్జా చేసి అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని స్థానికులు అంటున్నారు.ఈ నిర్మాణాలకు ఆయా శాఖల నుండి ఎలాంటి అనుమతులు మాత్రం లేవని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ఈ పట్టాలను విక్రయించవద్దు కొనవద్దు అనే నిబంధనలు ఉన్నా,ఆ నిబంధనలు తుంగలో తొక్కుతూ ఎవరికి తోచిన విధంగా వారు పట్టాలను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని,స్థానికులు వాపోతున్నారు. ఇప్ప టికైనా ఈ అక్రమ పట్టాల విక్రయ విక్రయాలను కట్టడి చేస్తూ అక్రమంగా నిర్మిస్తున్న భవనాలపై రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## నూతన ఉద్యోగులు ఉన్నత స్థాయికి ఎదగాలి సింగరేణి ఏరియా జిఎం దేవేందర్





**మందమర్రి:**-సింగరేణిలో కారుణ్య నియామకం ద్వారా నూతనంగా ఉద్యోగాలు పొందిన యువ కార్మికులు కష్టపడి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ ఇన్ వాలిడేషన్ ద్వార నూతనంగా ఉద్యోగాలు పొందిన డిపెండెంట్లు 8 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ, ఏరియాలో ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వార 1806 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని స్థలాలు సమయాలు భిన్నంగా ఉంటాయని విధులకు గైర్హాజరు అయితే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని నూతన కార్మికులు క్రమం తప్పకుండా విధులకు హాజరై, అధిక బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏఐటీయూసీ ఏరియ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ అధ్యక్షులు రవి, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం సత్యబోస్, రాజ లింగు (ఒఎస్), ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ నాయకులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించాలి సింగరేణి ఏరియా జిఎం దేవేందర్



**మందమర్రి:**-సింగరేణి ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ అధికారులను ఆదేశించారు. ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో పలు విభాగాల అధికారులతో రిపబ్లిక్ డే వేడుకల నిర్వహణపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ, పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో వైభవంగా రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, డివైజిఎం, ఈఅండ్ఎం వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎం ఐఈడి రాజన్న, సివిల్ ఎస్ఈ రాము, పలు డిపార్ట్మెంట్ల అధికారులు, అన్ని గనుల మేనేజర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుంది బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామ్ చందర్



**, మందమర్రి:**-రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుపేదలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామ్ చందర్ అన్నారు. గురువారం మండలంలోని ఆదిలిపేట గ్రామానికి చెందిన దుర్కి కత్తెరసాల కు మంజూరైన 40 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును బాదితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి కృషి చేస్తూనే నిరుపేదల వైద్య సహాయానికి సహాయ సహకారాలు అందిస్తుందని దీనిలో భాగంగా మండలంలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందిన వారికి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నర్సింగోజు తిరుపతి, గోదారి రాజేష్, సీనియర్ నాయకులు కొట్రంగి పున్నం, నాయకులు ఆకుల అంజి, పెంచాల రాజలింగు, ఆకుల చందు, ఎనగందుల మల్లేష్, హనుమండ్ల అంజి లు పాల్గొన్నారు.

## కెనడా ప్రధాని ట్రూడో సంకేతాలు.. భవిష్యత్ రాజకీయాలకు రాంరాం..



**కెనడా:**కెనడా ప్రధానిగా రాజీనామా చేసిన జస్టిన్ ట్రూడో క్రియాశీల రాజకీయాల నుంచి నిష్క్రమిస్తానని సంకేతాలిచ్చారు. వచ్చే అక్టోబర్లో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయబోనని గురు వారం తెలిపారు. ఒట్టావాలో జరిగిన మీడియా సమావేశంలో ట్రూడో నిర్ణయం' అని చెప్పారు.

# నో సెట్,బ్యాక్ నో రూల్స్ మాకు అడ్డు చెప్పేది ఎవరు.అడ్డుకునేది ఎవరు..



**మణికొండ** :మాకు అడ్డుచెప్పేది ఎవరు..? మమ్ములను ఆపేది ఎవరు అనే ధోరణిలో ఓ బిల్డర్ రెచ్చిపోయి అనుమతులకు మించి ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా భారీ భవన నిర్మాణాన్ని చేపట్టి అధికారులకే సవాల్ విసురుతున్న వైనం.వివరాల్లోకి వెళితే...గండిపేట్ మండలం మణికొండ మున్సిపల్ పరిధి శ్రీ లక్ష్మి నగర్ కాలనిలో ఓ బిల్డర్ తనకు అడ్డు చెప్పేది ఎవరు నన్ను ఆపేది ఎవరు లేరని ధోరణితో ప్రభుత్వ బంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా భవన నిర్మాణాన్ని చేపడుతున్నాడు. దీనికి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు అడ్డు చెప్పడం లేదు, అధికారులు ములా ఖత్ అయ్యారా అనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఈ అక్రమ నిర్మాణం పై తక్షణమే చర్యలు తీసుకోని తం చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని అక్కడి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎమ్మార్పీఎస్ ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మంద కృష్ణ మాధిగ అద్వర్యం లో**
**లక్ష దప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమంలో**
**వేములపల్లి లో దప్పులతో మాదిగలు ప్రచారం**



**:-దంతాలపల్లి** : మండలంలోని వేములపల్లి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వ ర్యంలో చేలో హైదరాబాద్ ఫిబ్రవరి 07 విజయవంతం కోసం గ్రామాల్లో దప్పులతో మాదిగల కళా ప్రదర్శన నిర్వహిం చారు,మాదిగలకు ఇచ్చిన మాట ప్రకార ఏ బి సి డి వర్గీకరణ చెయ్యాలని కోరారు మాదిగ రిజర్వేషన్ కొరకు మాధిగ ప్రజనీకాం అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ గౌరవ నాయకులు గుమ్మడవెల్లి వెంకన్న బాబు,పంతం విజయేందర్, గుమ్మడవెల్లి పర్శయా, గుమ్మడవెల్లి ఉప్పలయ్యా,గుమ్మడవెల్లి పర్శయ్య చింతకింది వెంకన్న, గుమ్మడవెల్లి ఎల్లయ్య,గుమ్మడవెల్లి సాలయ్య,గుమ్మడవెల్లి వీరస్వామి తడితరులపాల్గొన్నారుమాదిగ దప్పు కళాకారుల నూతన కార్యవర్గం ఎన్నిక లిగుమ్మవెల్లి శ్రీకాంత్ అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు నవిల ప్రశాంత్ ప్రశాంత్ ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య వెంకన్న సహాయ కార్యదర్శి అనిల్ గౌరవ సలహాదారు గుమ్మడవెల్లి రవి, గుమ్మడవెల్లి ఎల్లయ్య గుమ్మడవెల్లి రవి,గుమ్మడవెల్లి ఉప్పలయ్యా,, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికోసం 'స్కిల్ స్ప్రింట్'

**హైదరాబాద్ :** విద్యార్థులు, నిరుద్యోగ యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు 'టీ వర్క్స్', యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో 'స్కిల్ స్ప్రింట్' పేరిట ప్రత్యేక ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయమై రూపొందించిన పోస్టర్‌ను ఆయన గురువారం ఆవిష్కరించారు. 'తెలంగాణను నైపుణ్య మానవ వనరులకు కేరాఫ్ అడ్రస్ గా మారుస్తాం. పరిశ్రమలు, విద్యా



సంస్థల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర యువతలో ఉద్యోగ నైపుణ్యాల పెంపుదలకు కృషి చేస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. 'స్కిల్ స్ప్రింట్'కింద 90 రోజులపాటు ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం ఉంటుంది.'స్కిల్ స్ప్రింట్' కార్యక్రమంలో భాగంగా ఇంజినీరింగ్, రోబోటిక్స్, మేనేజ్ మెంట్, సేల్స్, బిజినెస్ డెవలెప్ మెంట్, మార్కెటింగ్ తదితర రంగాల్లో డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తాం. సంబంధిత పరిశ్రమల నిపుణులు మార్గనిర్దేశం (మెంటార్ షిప్) చేస్తారు. టీ వర్క్స్ లోని అధునాతన సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకోవచ్చు. సొంతంగా ప్రాజెక్టులను రూపొందించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తాం. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా అకాడమిక్ క్రెడిట్స్ ఇస్తాం' అని తెలి పారు. ఆసక్తి గల కళాశాలలు, విద్యార్థులు టీ వర్క్స్ కార్యాలయంలో సంప్రదించాలని సూచి ంచారు. వెబ్ సైట్లో కూడా వివరాలు దొరుకుతాయి. ఈ కార్యక్రమంలో టీ- వర్క్స్ సీఈవో తని కెళ్ల జోగిందర్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఇంఛార్జి రిజిస్ట్రార్ ఛమాన్ పాల్గొన్నారు.

# టారిఫ్‌ల పెంపు.. తిరిగి పుంజుకున్న రిటైల్ బిజినెస్.. క్యూ3లో 7.4 శాతం పెరిగిన రిలయన్స్ నికర లాభం..!

**హైదరాబాద్ :** పుంజుకున్న రిటైల్ బిజినెస్.. టారిఫ్‌లు పెంచడంతో ఆదాయం పెరిగిన జియో.. ఆయిల్ అండ్ పెట్రో కెమికల్ బిజినెస్ స్థిరంగా సాగడంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ డిసెంబర్ త్రైమాసికం నికర లాభాల్లో 7.4శాతం వృద్ధి నమోదు చేసింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో షేర్‌పై రూ.13.70 చొప్పున రూ.18,540 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభం గడించింది. సరిగ్గా ఏడాది క్రితం (2023-24) మూడో త్రైమాసికంలో షేర్‌పై రూ.12.76 చొప్పున రూ.12,265 కోట్ల నికర లాభం సంపాదించింది. జూలై-సెప్టెంబర్ త్రైమా సి కంలో రిలయన్స్ రూ.16,265 కోట్ల నికర లాభం పొందింది. రిలయన్స్ ఆదాయం 7.7 శాతం పెరిగి రూ.2.67 లక్షల కోట్లకు పెరి గింది.టారిఫ్‌లు పెంచడంతోపాటు కస్టమర్ల జత కలవడంతో రిలయన్స్ జియో లాభాలు పుంజుకున్నాయి. రిలయన్ జియో స్టాండలోన్ లాభం 24శాతం పెరిగి రూ.6,477కోట్లకు చేరుకుంది. ఇక డిజిటల్ బిజినెస్ 'జియో ప్లాట్‌ఫామ్స్' నికర లాభం 26శాతం వృద్ధితో రూ.6,861 కోట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ జియో కస్టమర్లు అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో




478.8 మిలియన్ల నుంచి 482.1 మిలియన్లకు పెరిగారు.రిటైల్ స్టోర్లు పెంచడంతోపాటు కస్టమర్ల సంఖ్య వృద్ధి చెందడంతో రిటైల్ బిజినెస్ పెరిగింది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ కొత్తగా 779 స్టోర్లు ఏర్పాటు చేసింది. డిసెంబర్ త్రైమాసికంలో పది శాతం వృద్ధి చెంది రూ.3,458 కోట్లకు చేరుకుంది. ఏడాది క్రితం 282 మిలియన్ల కస్టమర్లు రిలయన్ రిటైల్ స్టోర్లను సందర్శిస్తే అక్టోబర్-డిసెంబర్ మందికి పెరిగింది.

# దేవాలయాల హుండీ తాళాలు పగలకొట్టి నేరాలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్

**అరెస్టు చేసిన షాద్ నగర్ పోలీసులు**
**మొదట రెక్కీ నిర్వహించి రాత్రిపూట దొంగతనాలు చేయడం అతని అలవాటు**
**నిందితుని వద్ద నుండి స్వాదీనపర్చుకున్న వస్తువులు**

**షాద్ నగర్ జనవరి16:**ఫిర్యాది దారు విటల్ రావు, కోట మైసమ్మ గుడి పూజారి ఇదే నెల 14వ తేదీ నాడు సాయ ంత్రం 6 గంటల సమయం లో కోటమైసమ్మ గుడి యొక్క తాళము వేసి ఇంటికి వెళ్లిపోయినాడు మరల 15వ తేదీ నాడు గుడి లో పూజ చేయడానికి తలపులు తీసి చూడగా గుడి ఆవరణ లో ఉన్న హుండి మరియు గర్భ గుడి లో ఉన్న హుండీ తాళాలు డామేజ్ అయి ఉన్నాయని ఫిర్యాది దారుడు ఫిర్యాదు చేయగా ఇట్టి విషయంలో పట్టణ పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది. కేసు దర్యాప్తు లో బాగంగా ఇదే నెల 15వ తేదీ నాడు ఇట్టి కేసును సిసిఎస్ శంషాబాద్ మరియు షాద్ నగ ర్ పోలీసులు సాంకేతిక సాక్షాధారం ఆధారంగా కేసును ఛేదించి నిందితుడు అయిన కొనిరెడ్డి వంశీ ను అరెస్టు చేసి విచారించగా నిందితుడు పైన చేసిన నేరమును ఒప్పుకున్నాడు. నిందితుడు



ఇంతకు ముందు చాలా చోట్ల దొంగతనముల కేసులలో మరియు పిడి యాక్ట్ లో జైల్ కి కూడా వెళ్ళి వచ్చినాడు. నిందితునిపై నమోదైన కేసుల వివరాలు నిందితుడు కొని రెడ్డి వంశీ పై ఇప్పటివరకి 24 కేసులు వివిద పోలీసు స్టేషన్ లో నమోదు అయినవని పోలీసులు తెలిపారు. నందిగామ, కొత్తూర్, కడ్తాల్, తలకొండపల్లి, శంషాబాద్, మహేశ్వరం, షాబాద్, కల్వకుర్తి, వెల్దండ, మూసాపేట్, జడ్చెర్ల పోలీసుస్టేషన్ ల లో కేసులు నమోదు అయ్యాయి. అందులో దేవాలయాలలో దొంగతనం, బైక్ దొంగతనాలు, చైన్ స్నాచింగ్, హౌస్ బ్రేకింగ్, దోపిడీ వంటి నేరాలు చేశాడు.

నేరం చేసే విధానం ఇట్టి నేరానికి పాల్పడిన నేరస్థుడు ముందుగా తాళం వేసిన ఇల్లు మరియు దేవాలయాలను రేక్కీ చేసి రాత్రి సమయంలో తాళం వేసిన ఇళ్లను లేదా దేవాలయాలను తాళం పగలగొట్టి చోరీలకు పాల్పడతాడు.

కేసును చేదించిన పోలీసుల వివరాలు కమిషనర్ ఆఫ్ పోలీస్ జోయల్ డేవిస్ ఐపీఎస్, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల అనుసారం సైబరాబాద్ క్రైమ్ డిసిపి నర్సింహా ఐపీఎస్, రాజేశ్ డీసీపీ శంషాబాద్ జోన్, శ్రీ రామ్ కుమార్ అడిషనల్ డీసీపీ, క్రైమ్ ఏసీపీ శశాంక్ రెడ్డి, సీసీఎస్ శంషాబాద్ ఇన్స్పెక్టర్ పవన్, సబ్-ఇన్స్పెక్టర్ అవినాష్ వారి స్టాఫ్ మరియు షాద్ నగర్ ఏసీపీ ఎన్. సిహెచ్ రంగా స్వామి పర్యవేక్షణలో, షాద్ నగర్ ఇన్స్పెక్టర్ పి. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేసు విచారణాధికారి ఎస్ వెంకటేశ్వర్లు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్, క్రైం డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ శరత్ కుమార్ మరియు క్రైమ్ టీం కానిస్టేబుళ్లు మోహన్, కర్ణాకర్, జాకీర్, రాజు మరియు రఫీ కేసు ను ఛేదించడం లో కీలక పాత్ర పోషించినారు. మరియు వారికి తగిన రివార్డ్ లను పై అధికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుంది.

# లబ్ధిదారుల జాబితా రూపకల్పనకై పకడ్బందీగా క్షేత్రస్థాయి పరిశీలన

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
**రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ, వార్డు సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు**







**తేదీ, జనవరి 16, 2025-నిర్మల్:** జిల్లా కేంద్రంలో గురువారం రోజున కలెక్టర్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి ఆమె వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్, మాట్లాడుతూ, జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల అందేలా సమగ్ర లబ్దిదారుల జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్న పథకాలకు సంబందించి అర్హులైన లబ్దిదారుల ఎంపికను ఈనెల 19వ తేదీలోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అర్హులను గుర్తించాలని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీకి కుటుంబ ఆదాయం, భూములు వంటి విషయాలను ప్రమాణికంగా తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు వివిధ పథకాలకు సంబందించి అధికారులు గుర్తించిన లబ్దిదారుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజాపాలనలో వివిధ పథకాలకై ధరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్రాంతాల్లో వార్డు ఆఫీసర్లు దరఖాస్తుదారుల వివరాలు పరిశీలించి అర్హులను గుర్తించాలన్నారు. రైతు భరోసా పథకానికి సంబందించి పంటను సాగు చేస్తున్న భూములను పారదర్శకంగా గుర్తించాలని తెలిపారు. సాగుకు యోగ్యం కానీ భూములు, గుట్టలు, వెంచర్లు, సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, రైల్వే లైన్, రహదారుల కోసం తీసుకున్న తదితర భూముల వివరాలు జాబితాలో ఉండరాదని, సాగుకు యోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా తయారు చేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, ఆయా సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా పూర్తి పారదృకత, నిబద్ధతతో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటి వరకు సర్వే పూర్తికాని అర్హులందరూ ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో తమ వివరాలు తెలియజేయాలని, ఏవైనా సందేహాలు ఉంటే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ (6305646600)ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో నిర్మల్, భైంసా ఆర్డీఓ లు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డిలు, జెడ్పీ సిఈఓ గోవింద్, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, డిఆర్డీఓ విజయలక్ష్మి, వ్యవసాయాధికారి అంజిప్రసాద్, డిఎస్ఓ కిరణ్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లను వీఆర్వోలు విఆర్ఎల్ గా నియమించాలి





**మంచిర్యాల :-**ఫీల్డ్ అసిస్టెంట్లను వీఆర్వోలు, విఆర్ఎల్ గా నియమించాలని ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షులు నక్క రాజన్న, ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుక్కే భూమ, ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా కోశాధికారి వేణు లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫీల్డ్ అసిస్టెంట్లను రెవెన్యూ అటాచ్డ్ కు భూ భారత్ చట్టానికి అనుబంధంగా వీఆర్వోలు, విఆర్ఎల్ గా నియమించాలని, ఫీల్డ్ అసిస్టెంట్లను మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కొనసాగించాలని తెలిపారు. వేతనాలు లేక గత 19 సంవత్సరాల నుండి ఫీల్డ్ అసిస్టెంట్ గా సుమారు 7650 మంది ఒక పూట తింటూ మరో పూట పస్తులు ఉండే పరిస్థితి ఉందని అన్నారు. 12769 గ్రామపంచాయతీలు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టంగా ధరణి స్థానంలో ఏర్పాటు చేస్తున్న భూ భారతి చట్టంకు అనుబంధ అర్హతలు బట్టి వీఆర్ఏగా ఎంపిక చేయాలని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లను రెవిన్యూ చట్టంలో పొందుపరచాలని, తమ సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘ నాయకులు గ్రామపంచాయతీలో రైతు భూములను అభివృద్ధి పనులు చేయుట, ఎన్నో పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. రోజురోజుకు నిత్యావసర సరుకులో ధరలు పెరుగుతూ, పిల్లల ఫీజులు పెరుగుతూ, దిక్కు లేని స్థితిలో ఉన్నామన్నారు. ఉద్యోగ భద్రత 47 79 జీవో రద్దు చేయాలని, గత ప్రభుత్వం జీవోను తీసుకురావడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందని, జీతాలను పెంచుతామని చెప్పడం జరిగిందని తెలిపారు. 11600 జీతం సరిపోవటం లేదని నిత్య అవసరాల ధరలు పెరగడం వలన ఫీల్డ్ అసిస్టెంట్లకు 26000 జీతం పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 2006లో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నెలకు రూ 1200 నుండి చేస్తూ, 19 సంవత్సరాలు చేసిన ఉద్యోగ భద్రత కనీస వేతనం 2600 జీతం ఇవ్వాలని, రెండు నెలల నుండి వేతనాలు లేవని, ప్రభుత్వ ఉద్యోగాల మాదిరిగా కాంట్రాక్ట్ ఉద్యోగాల్లో మాదిరిగా ఒకటవ తేదీ జీతాలు అందిస్తామని చెప్పినప్పటికీ రెండు నెలల వేతనాలు రాక పండుగ ఇబ్బందులు పడుతున్నామన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని, 2600 జీతం పెంచాలని, హెల్త్ కార్డు ఇవ్వాలని, 4 4779 జీవోను రద్దు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రసార కార్యదర్శి కొల్లూరి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు ఈ శంకర్, రేగుంట్ల సతీష్, శ్రీనివాస్, మల్లేష్,



# వార్తా తరంగాలు క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

జనవరి 16 : కొత్తగూడెం సూపరింటెంట్ కార్యాలయంలో గురువారం వార్తా తరంగాలు భద్రాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రత్నకుమార్ ఆధ్వర్యంలో వార్తా తరంగాలు 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ .ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వార్త తరంగాలు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యాజమాన్యానికి సిబ్బందికి శు భాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉంటూ అధికారుల, ప్రజల మన్ననలు అందుకోవాలని వారు కోరారు.

## కులమతాలకతీతంగా జరిపే పండుగ సంక్రాంతి రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

**కొత్వాల ఇంటి వద్ద సంక్రాంతి వేడుకలు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

జనవరి 16 :పాత పాల్వంచలోని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఇంటి వద్ద పాల్వంచ ప్రజలు సంక్రాంతి సంబురాలు జరిపారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా బుధవారం అర్ధరాత్రి కొత్వాల ఇంటి వద్ద కనుమ వేడుకలు నిర్వహించారు. స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నాయకులు యండి మస్తాన్ ఖురేషి ఆధ్వర్యంలో కొత్వాల ను శాలువా, పులా దండలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి, మత సామరస్యాన్ని చాటారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మైనారిటీ నాయకులు మతాలకతీతంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, వేడుకల్లో పాల్గొనడం మత సామరస్యాన్ని చాటుతుందన్నారు. సంక్రాంతి పండుగ ప్రజలందరినీ భోగభాగ్యాలతో, కొత్త వెలుగులు నింపాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో ముస్లిం మైనారిటీ నాయకులు యండి అఖిమ్ ఖురేషి, యండి నాయక్ ఖురేషి, %వీణ% అబ్దుల్ నబీ,యండి సాజిత్, కుక్కలా రవి, జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

-గౌరవ అధ్యక్షులుగా కాసు శ్రీనివాసరాజు, ఎదురు గట్ల ముత్తయ్య
-అధ్యక్షులుగా గౌరీ శంకర్
-ఉపాధ్యక్షులుగా ఒగ్గు బాలరాజు యాదవ్, కందుకూరి రవి
-ప్రధాన కార్యదర్శిగా శ్యామంతుల అనిల్
-కార్యదర్శులుగా రామోజీ శేఖర్, కట్టెల బాబు
- సంయుక్త కార్యదర్శులుగా శ్రీ రామోజీ ప్రవీణ్, కులేర్ కిషోర్,
- కోశాధికారిగా మహమ్మద్ లతీఫ్
- ముఖ్య సలహాదారుడిగా బండారి బాల్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



**ఎల్లారెడ్డిపేట** నూతన ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. గత కొంతకాలంగా ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ ఎన్నికలు జరగకుండా ఉన్నందున గురువారం స్థానిక సాయి మణికంఠ ఫంక్షన్ హాలులో వర్కింగ్ జర్నలిస్టులు సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గౌరీ శంకర్ మాట్లాడుతూ నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటు కావడం సంతోషకరమని, అధ్యక్షునిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మొత్తం కార్యవర్గాన్ని ఎన్నుకున్నందుకు జర్నలిస్టుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యత కొరకు ప్రతి వర్కింగ్ జర్నలిస్టు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ పరంగా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా స్థానిక నాయకులకు నాయకులు , అధికారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డిపేట మండల జర్నలిస్టులు అందరు పాల్గొన్నారు.

# గురుస్వామిని సన్మానించిన టీపీసీసీ సభ్యులు నాగాసీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 16 :**కొత్తగూడెం రైటర్ బస్తీలోని ధర్మ శాస్తా ఆలయంలో కృష్ణమూర్తి గురుస్వామి ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప స్వాములతో కలిసి పూజలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా 50వ సారి అయ్యప్ప దీక్ష తీసుకున్న కృష్ణమూర్తి గురుస్వామిని ఘనంగా సన్మానించారు.

# కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం ఐక్యత అవసరం

**ఈనెల 18న కొత్తగూడెంలో జరిగే ఐ ఎఫ్ టి యు రాష్ట్ర విలీన సదస్సు ను జయప్రదం చేయాలని ప్రచారం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 16 :**కొత్తగూడెం నూతన చట్టాల పేరుతో కార్మికుల హక్కులు కాలరాస్తూ,కార్మికులను బానిసలుగా చేయడం కోసం కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను తిప్పి కొట్టాలని,రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెండు భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు యూనియన్లు ఈనెల 18 వ తారీఖున కొత్తగూడెం లో రాష్ట్రస్థాయిలో విలీనం కాబోతున్నాయని ఈ సందర్భంగా కొత్తగూడెంలో జరిగే భారీ ప్రదర్శన, రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని కొత్తగూడెం హెడ్ ఆఫీస్,మరియు వివిధ డిపేర్మెంట్ లలో ప్రచారం చేయడం జరిగింది. అనంతరం ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే సీతారామయ్య మాట్లాడుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య కార్మికుల కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందని వారు అన్నారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,వారికి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని వారు అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఒకపక్క కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తూ నూతన చట్టాల పేరుతో కార్మిక చట్టాలను తీసుకువచ్చిందని వారు అన్నారు.ఈ నూతన చట్టాలతో కార్మికులు బానిస వర్గంగా మారిపోతున్నారని బ్రిటిష్ కాలం నాటి బానిస వ్యవస్థ అమలు చేయడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం కొత్త చట్టాలను తెచ్చిందని వారు అన్నారు. కార్మికుల హక్కుల కోసం వారి ప్రయోజనాల కోసం భారత కార్మిక సంఘాల సమాఖ్య నిరంతరం పోరాడుతుందని ఈ క్రమంలోనే రెండుగా ఉన్న ఐ ఎఫ్ టి యు లు విలీనం అవుతున్నాయని వారు అన్నారు.కావున ఈ సదస్సుకి ముఖ్య వక్తలుగా జాతీయ అధ్యక్షులు డాక్టర్ అపర్ణ,సాధినేని వెంకటేశ్వర్లు, టి.శ్రీనివాస్,పి.ప్రసాద్ (పిపి), బూర్గుల ప్రదీప్,ఈ ర్యాలీ సదస్సు కి కార్మికులు,కర్షకులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(యస్ సిసి డబ్ల్యు యు -ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర నాయకులు ఎన్.సంజీవ్,రీజియన్ కార్యదర్శి గౌని నాగేశ్వర్ రావు, మోత్కూరి మల్లికార్జున్ రావు,మణెమ్మ,రాధ, నాగలక్ష్మి,కరణ,కృష్ణ, లతో పాటు వివిధ డిపార్ట్మెంట్ లలో కార్మికులు పాల్గొన్నారు.

# మాదిగలకు యస్.సి వర్గీకరణలో

## లక్ష డప్పులు,వేయి గొంతులు కాదు మాదిగలకు 12% వాటనే ముద్దు

**మాల సోదరులులారా మీ వాట,మీ ఉప కులాల వాట ఎంతో చెప్పండి**

**యస్.సి.వర్గీకరణను వ్యతిరేకించి,సమాజానికి దూరం కాకండి, మాల సోదరులకు విజ్ఞప్తి**

**మరో సకల జనుల సమ్మెలాగ,యస్.సి.వర్గీకరణ ప్రజా ఉద్యమం కాకముందే,వర్గీకరణ చేయాలని ముఖ్యమంత్రికి డిమాండ్**

**ఫిబ్రవరి 2న మాదిగ జే.ఏ.సి.ఆధ్వర్యంలో 'విద్యార్థి యువ గర్జన'ను జయప్రదం చేయండి**

**మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు**



**జోగారావు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 16 :**జిల్లా కేంద్రంలోని రుద్రంపూర్ డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర మాదిగ జే.ఏ.సి.సింగరేణి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు కొండేటి షడ్రక్ బాబు అధ్యక్షతన జరిగిన సమావే శంలో మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగా రావు ముఖ్య అధితిగా మాట్లాడుతూ డా.పిడమర్తి.రవి నాయ కత్వంలో యస్.సి.వర్గీకరణలో మాదిగలకు 12% రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,ఫిబ్రవరి 2న ఉస్మానియా యూనివర్సిటీలో జరుగు విద్యార్థి యువ గర్జనను జయప్రదం చేయాలని కోరినారు.లక్ష డప్పులు,వెయ్యి గొంతులు కాదు,వర్గీకరణలో మాదిగ వాటా 12% మే ముద్దని అన్నారు. మాల సోదరులు మీ వాటా కోసం హక్కుగా అడగండి కానీ,వ్య తిరేకించి సమాజానికి దూరం కావద్దని హితవు పలికినా రు.వ ర్గీకరణ ప్రజా ఉద్యమం కాకముందే ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకొని డిమాండ్ చేసినారు.ఈ సమా వేశ ంలో మాదిగ జే.ఏ.సి.విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు నరాల. రాజేష్,అంకుష్,మధు,యాకయ్య,సంజీవ రావు, కు మార్ ,కృ ష్ణ,అశోక్,ప్రసాద్,వెంకటస్వామి,పణితదితరులుపాలు గో న్నా రు

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా



**హుస్నాబాద్ :** హుస్నాబాద్ ఏఎస్ఐ సుధాకర్, సిబ్బందితో కలిసి హుస్నాబాద్ పట్టణంలో మార్కెట్ వద్ద వాహనదారులకు యువ కులకు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు



**కోరుట్ల , జనవరి 16:**అర్హులందరికీ రేషన్ కార్డులు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజ కవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు ,రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావుల ఆదేశాల మేరకు గురువారం వార్డులో అర్హత గల లిస్టు ప్రకారం నూతనంగా రేషన్ కార్డుల మంజూరి కొరకై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాల కోసం వినతులను స్వీకరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వచ్చిన వినుతుల్లో రేషన్ కార్డులు అవసరం ఉన్నవారి కోసం ఇంటింటా సర్వే నిర్వహించి, అర్హులను గుర్తించి నూతన రేషన్ కార్డులను అందించడం జరుగుతుందన్నారు. వినతులు సమర్పించని వారికోసం ప్రభుత్వం మరోసారి అవకాశాన్ని కల్పించేందుకు సమయం ఇస్తుందని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇం చార్జ్ జువ్వాడి నర్సింగరావు సహకారంతో అర్హులందరికీ సంక్షేమ అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారి జగదీశ్వర్ ఉన్నారు.

## సీఐ రాజు వర్మ ని మర్యాద పూర్వకంగా శాలువాతో సత్కారించిన ఆదివాసీ ల బృందం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 16 :**చర్ల పోలీస్ స్టేషన్ లో ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ బృందం చర్ల సిఐ రాజువర్మ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన డైరీని మరియు సాలువాను సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ కొంతసేపు ఆదివాసిల సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇర్ప ప్రకాష్ దోర స్టూడెంట్ ఆర్గనైజేషన్ జేఏసీ జీఎస్ పి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వర ప్రసాద్ బీరబోయిన శేఖర్ బీ రబోయిన శంకర్ మడకం రామ్ సీనియర్ ఆదివాసి నాయకులు తోలే మల్లయ్య పదం బాబు ఈర్ప అరుణ్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను విజయవతం చేయండి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మానుక ప్రవీణ్ కుమార్




**కోరుట్ల , జనవరి 16:**కోరుట్ల నియోజకవర్గంలో రేపు శనివారం రోజున నిర్వహిస్తున్న నందమూరి తారక రామారావు 29,వ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి మానుక ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో ఎన్టీఆర్ 29,వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ఈ వేడుకల్లో కోరుట్ల నియోజకవర్గంలోని వివిధ మండలాల టిడిపి నాయకులు, క్రియాశీల కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎన్టీఆర్ అభిమానులు, తెలుగు యువత నాయకులు ,తెలుగు మహిళల నాయకురాలు, అందరూ కలిసి కట్టుగా పాల్గొని వర్ధంతి వేడుకలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా కోరుట్ల, మెట్పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండల కేంద్రాల్లో, వేముల కుర్తి గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు, ప్రభుత్వ ఆసుపత్రులలో పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ టిడిపి ఆఫీస్ లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ మండల నాయకులు ఎక్కడ వీలుంటే అక్కడ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు.

# ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు చేసి అమర్చిన మేకనాలు



**:ఎల్లారెడ్డిపేట జనవరి 16 :**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పురాతన శివాలయములో ఆలయ ప్రధాన అర్చకులు రాచర్ల హనుమాండ్ల శర్మ ఆధ్వర్యంలో గ్రామా పురోహితులు రాచర్ల దయానంద్ శర్మ లు గురువారం ధ్వజస్తంభానికి మేకనాలు అమర్చి ప్రత్యేక పూజలు చేశారు, డిసెంబర్ 15న ప్రతిష్టించబడిన ధ్వజస్తంభమునకు మేకనాలు గురువారం అమర్చారు, ఈ కార్యక్రమంలో శివాలయ చైర్మన్ బొమ్మ కంటి శ్రీనివాస్ గుప్తా,ఎ ఏం సి వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు నంది కిషన్, బొమ్మకంటి రాజయ్య గుప్తా , కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి, బచ్చు ఆంజనేయులు గుప్తా , పుల్లయ్య గారి శ్రీనివాస్ గుప్తా శ్రీ శివ పరివారం మహిళా కమిటీ సభ్యులు ఇందిరా రాణి , శ్యామలమ్మ, విజయ వినోద, తదితరులు పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తకోటికి హనుమాండ్లు శర్మ తీర్థ ప్రసాదములు వితరణ చేశారు,

# టీమిండియా నయా కోచ్‌గా ఇంగ్లండ్ లెజెండ్.. ఇక రోహిత్-కోహ్లీకి తిరుగుండదు

వరుస వైఫల్యాలతో సతమతం అవుతోంది టీమిండియా. న్యూజిలాండ్ చేతుల్లో వైట్‌వాష్ అవడం, ఆస్ట్రేలియా టూర్‌లోనూ చిత్తవడంతో ఇంటా బయట భారత్‌పై విమర్శల జడివాన కురుస్తోంది. దీంతో కోచింగ్ స్టాఫ్‌ను మార్చాలని చూస్తోంది బీసీసీఐ. ముఖ్యంగా బ్యాటింగ్ కోచ్ అభిషేక్ నాయర్ పనితీరుపై బోర్డు పెద్దలు అసంతృప్తితో ఉన్నారని తెలుస్తోంది. జనవరి 11న జరిగిన ఏజీఎం మీటింగ్‌లో ఈ విషయంపై చర్చించారని.. కోచింగ్ స్టాఫ్‌లో మార్పులు కంపల్సరీ అని సమాచారం. కొత్త బ్యాటింగ్ కోచ్‌గా ఓ ఇంగ్లండ్ లెజెండ్‌ను తీసుకోవాలని భావిస్తున్నారట. ఎవరా దిగ్గజం అనేది ఇప్పుడు చూద్దాం..సరైనోడ్ని దింపుతున్నారు!కివీస్, ఆసీస్ సిరీస్‌ల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుబ్‌మన్ గిల్ దారుణంగా విఫలమయ్యారు. కోహ్లీ అయితే ఒకే మాదిరిగా వరుసగా 8 ఇన్నింగ్స్‌లో ఔట్ అయ్యాడు. ఆఫ్ స్టంప్ ఆవలి బంతుల్ని గెలికి వికెట్ పారేసుకున్నాడు. ఈ నేపథ్యంలో అతడితో పాటు ఇతర బ్యాటర్ల టెక్నిక్‌ను సరిజేయడంలో కోచింగ్ స్టాఫ్ నిర్లక్ష్యంపై బోర్డు పెద్దలు గుస్సా అయ్యారట. బ్యాటింగ్ కోచ్ అభిషేక్ నాయర్‌ను తీసేయాలనే ఆలోచనలు కూడా చేశారట. అయితే నెగెటివిటీ పెరుగుతుందనే ఉద్దేశంతో అతడ్ని కొనసాగిస్తూనే.. అదనంగా ఇంకో బ్యాటింగ్ కోచ్‌ను ఎంపిక చేయాలని భావిస్తున్నారట. ఆ స్థానం కోసం ఇంగ్లండ్ దిగ్గజం కెవిన్ పీటర్సన్ సరైనోడని అనుకుంటున్నారని సమాచారం.డామినేషన్‌కు చెక్!టీమిండియా కొత్త బ్యాటింగ్ కోచ్‌గా పీటర్సన్ నియామకం దాదాపు ఖరారైందని తెలుస్తోంది. అతడి ఎంపికపై బోర్డు పెద్దలు సుముఖంగా ఉన్నారని బీసీసీఐ వర్గాలు అంటున్నాయి. కెప్టెన్ రోహిత్ శర్మ, సీనియర్ విరాట్ కోహ్లీ కూడా ఈ నియామకంపై సంతోషంగా ఉన్నారని సమాచారం. టీమ్ మీద హెడ్ కోచ్ గౌతం గంభీర్ డామినేషన్ ఎక్కువైందని, సీనియర్లకు అతడికి పొసగట్లేదంటూ రూమర్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో పీటర్సన్ రాకతో జట్టుపై ఎలాంటి ప్రభావం పడుతుందనేది చూడాలి. అతడి వల్ల రోహిత్, కోహ్లీ బ్యాటింగ్ టెక్నిక్‌లో మార్పులు రావడం ఖాయమని.. ఇక వాళ్లకు నెటిజన్స్ అంటున్నారు.



# రోహిత్-కోహ్లీపై బ్యాన్.. స్టార్లకు ఉచ్చు బిగిస్తున్న బీసీసీఐ

భారత క్రికెట్‌లో వేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. న్యూజిలాండ్ సిరీస్‌లో టీమిండియా వైట్‌వాష్ అవడం, ఆస్ట్రేలియా టూర్‌లోనూ దారుణంగా ఓడటంతో భారత క్రికెట్ బోర్డు అలర్ట్ అయింది. జట్టులో ప్రక్షాళన షురూ చేసింది. జనవరి 11న నిర్వహించిన ఏజీఎంలో టీమ్ పెర్ఫార్మెన్స్‌ను రివ్యూ చేశారు బీసీసీఐ పెద్దలు. ఇందులో చాలా విషయాలపై డిస్కస్ చేశారట. హెడ్ కోచ్ గౌతం గంభీర్ అధికారాలకు కత్తెర వేయడం షురూ చేశారని తెలుస్తోంది. అదే సమయంలో జట్టుకు మూలస్తంభం లాంటి సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి కూడా కళ్లెం వేయాలని నిర్ణయించారట. ఈ క్రమంలోనే ఇద్దరిపై నిషేధం అంశం కూడా చర్చకు వచ్చిందని సమాచారం.ఉక్కుపాదం!రోహిత్-కోహ్లీపై బ్యాన్ ఏంటని టెన్షన్ పడుతున్నారా? నేరుగా వాళ్ల మీద కాదు.. ఆ ఇద్దరి పీఆర్ ఏజెన్సీలపై నిషేధం విధించాలని బీసీసీఐ పెద్దలు భావిస్తున్నారని వినిపిస్తోంది. గత కొన్నేళ్లుగా సోషల్ మీడియాలో ఈ ఇద్దరు స్టార్ల పీఆర్ ఏజెన్సీలు చేస్తున్న రాద్ధాంతం, టీమిండియాలో లుకలుకలకు ఇన్‌డైరెక్ట్‌గా కారణమవడం, ప్రతి విషయం మీద రచ్చ చేయడం, ఇతర ఆటగాళ్లను టార్గెట్ చేసుకొని నెట్టింట విద్వేషాలు సృష్టించడం వంటి వాటిపై బోర్డు పెద్దలు సీరియస్ అయ్యారట. అందుకే రోహిత్-కోహ్లీతో పాటు ఇతర టీమిండియా ఆటగాళ్ల పీఆర్ ఏజెన్సీలను రద్దు చేయాలనే యోచనలో ఉన్నారట. అయితే దీనిపై బోర్డు నుంచి ఏదైనా అధికారిక ప్రకటన వస్తే గానీ ఏదీ చెప్పలేం.ఆ పోస్టుల వల్లే..!రీసెంట్‌గా జరిగిన సిడ్నీ టెస్ట్‌లో రోహిత్ శర్మ బరిలోకి దిగలేదు. దీంతో అతడికి మద్దతుగా విద్యాబాలన్, ఫర్హాన్ అక్తర్ వంటి పలువురు బాలీవుడ్ సెలెబ్రిటీలు నెట్టింట పోస్టులు పెట్టారు. టీమ్ కోసం తన ప్లేస్‌ను త్యాగం చేసిన హిట్‌మ్యాన్ గ్రేట్ అంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. అసలు రోహిత్‌ను ఫాలో అవ్వని విద్యాబాలన్ అతడికి ఎలా సపోర్ట్ చేయడం ఏంటని సోషల్ మీడియాలో రచ్చ రచ్చ జరిగింది.



ఇది హిట్‌మ్యాన్ పీఆర్ టీమ్ పనేననే విమర్శలు వచ్చాయి. ఇలాంటి పలు ఘటనలు జరిగిన నేపథ్యంలో ప్లేయర్లను సమర్థించడానికి వాళ్ల పీఆర్ టీమ్స్ చేస్తున్న స్టంట్స్, ఫేక్ న్యూస్ ప్రచారం తదితర విషయాలపై బీసీసీఐ పెద్దలు గుస్సా అయ్యారట. అందులో భాగంగానే పీఆర్ టీమ్స్‌పై ఉక్కుపాదం మోపే దిశగా డిస్కషన్స్ నడిచాయని తెలుస్తోంది.

# స్టార్ క్రికెటర్‌తో సెల్ఫీ కోసం పరిగెత్తాడు.. తీరా వచ్చి చూస్తే..

సెలెబ్రిటీస్‌తో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఎగబడటం సర్వసాధారణమే. అయితే ఇలా ఫొటోలు దిగే క్రమంలో ఒక్కోసారి అనూహ్య ఘటనలు చోటుచేసుకుంటాయి. అలాంటి ఒక ఘటనే ఇది. ఓ స్టార్ క్రికెటర్‌తో సెల్ఫీ దిగాలని అనుకున్నాడో అభిమాని. అందుకోసం కారులో వెళ్తున్నోడు కూడా బండిని ఆపి పార్కింగ్‌లో పెట్టాడు. అయితే సెల్ఫీ కోసం కారు దిగి అలా వెళ్లాడో లేదో ఊహించని ఘటన చోటుచేసుకుంది. ఈ వీడియో చూసిన నెటిజన్స్.. పాపం ఈ కష్టం పగోడికీ రాకూడదని అంటున్నారు. అసలు ఏం జరిగింది? ఏ స్టార్ ప్లేయర్‌తో సెల్ఫీ కోసం వెళ్తున్న టైమ్‌లో ఇది చోటుచేసుకుంది? అనేది ఇప్పుడు చూద్దాం..సెల్ఫీ హడావుడిలో..ఆస్ట్రేలియా యంగ్ ఓపెనర్ సామ్ కోన్స్టాస్ మళ్లీ వార్తల్లో నిలిచాడు. అయితే ఈసారి అతడేమీ చేయలేదు. అతడి తప్పేం లేదు. కానీ కోన్స్టాస్‌తో సెల్ఫీ కోసం ఓ అభిమాని చేసిన పొరపాటు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ప్రాక్టీస్ కోసం తన లగేజీని పట్టుకొని గ్రౌండ్‌కు వెళుతున్నాడు కోన్స్టాస్. అదే సమయంలో వెనుక నుంచి కారులో వెళుతున్న ఒక క్రికెట్ లవర్ వెంటనే బండిని పార్క్ చేసి.. కంగారూ బ్యాటర్ ఆటోగ్రాఫ్, సెల్ఫీ కోసం పరిగెత్తాడు. అయితే అతడు ఈ హడావుడిలో కారు హ్యాండ్ బ్రేక్ వేయడం మర్చిపోయాడు. ఆ ప్రదేశం కాస్తా ఏటవాలుగా ఉండటంతో కారు పార్కింగ్ నుంచి ముందుకు కదిలింది. దీంతో తప్పును గ్రహించిన వ్యక్తి మళ్లీ వెనక్కి పరిగెత్తుకుంటూ వచ్చాడు.



ఎంత ప్రయత్నించినా..!ఆ అభిమాని తన కారును కంట్రోల్ చేసేందుకు ప్రయత్నించినా వర్కౌట్ కాలేదు. అప్పటికే ముందు పార్క్ చేసిన కారును వెళ్లి అతడి బండి ఒక్కసారిగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎవరికీ గాయలేమీ కాలేదు. చిన్నగా తాకడంతో సేఫ్ అయిపోయారు.. బలంగా ఢీకొట్టి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. అయితే అటు కోన్స్టాస్‌తో సెల్ఫీ మిస్ అవడం, ఇటు కారు వెళ్లి ఇంకో బండిని ఢీకొట్టడంతో ఆ అభిమానికి ఏమీ పాలుపోలేదు. యంగ్ బ్యాటర్‌ను ఆ ఫ్యాన్ కలిశాడో లేదో సమాచారం లేదు. కాగా, భారత్‌తో సిరీస్‌లో అటు బ్యాటింగ్‌లో అదరగొట్టడమే గాక ఇటు గ్రౌండ్‌లో విరాట్ కోహ్లీ, జస్‌ప్రీత్ బుమ్రాతో గొడవ కారణంగా కోన్స్టాస్ ఒక్కసారిగా పాపులర్ అయిపోయాడు.

# టీమిండియాలో వణుకు.. డేంజర్ రూల్‌ను మళ్లీ తీసుకొస్తున్న బీసీసీఐ

ఏ రంగంలోనైనా ఫలితాలే అన్నీ నిర్ణయిస్తాయి. అందుకు క్రికెట్ కూడా మినహాయింపేమీ కాదు. జెంటిల్మన్ గేమ్‌లో సక్సెస్ ఉన్నంత వరకు ప్రశంసలు తప్ప ఇంకేమీ రావు. అదే పరాజయం ముద్దాడితే విమర్శలు, ట్రోల్స్ జడివానలా కురుస్తాయి. అప్పటివరకు చేసిందంతా మాయమైపోతుంది. ఫెయిల్యూర్ తప్ప ఎఫర్ట్ పెద్దగా కనిపించదు. అప్పటివరకు బలం అనుకున్నదే బలహీనతగా మారుతుంది. ఒక్కసారిగా తప్పులన్నీ బయటపడతాయి. ఇప్పుడు టీమిండియా పరిస్థితి అలాగే ఉంది. న్యూజిలాండ్ చేతుల్లో వైట్‌వాష్, ఆసీస్‌పై ఓటమితో జట్టు తీవ్రంగా విమర్శలపాలవుతోంది. దీంతో భారత క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అటకెక్కిన పాత నిబంధనను బూజు దులిపి పట్టాలెక్కిస్తోందట బీసీసీఐ. అదేంటో ఇప్పుడు చూద్దాం..కోహ్లీ ఐడియా రిపీట్!ఒకప్పుడు టీమిండియాలో యోయో టెస్ట్‌తో ప్లేయర్ల ఫిట్‌నెస్ లెవల్స్‌ను నిర్ధారించేవారు. టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సారథిగా ఉన్నప్పుడు ఈ పద్ధతిని పక్కాగా పాటించేవారు. ఆటగాళ్లు అందరూ తనలా ఫుల్ ఫిట్‌గా ఉండాలని కోహ్లీ భావించేవాడు. దీంతో అప్పట్లో ఈ రూల్‌ను తప్పనిసరి చేసింది బీసీసీఐ. అయితే, ఈ టెస్ట్‌ను అధిగమించడంలో ప్లేయర్లు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారనే విమర్శలు రావడంతో బోర్డు దీన్ని పక్కన పెట్టేసింది. అయితే వరుస సిరీస్‌ల్లో వైఫల్యాలు, బుమ్రా-ఆకాశ్‌దీప్ లాంటి కీలక ఆటగాళ్లు గాయాలతో జట్టుకు దూరమవడంతో యోయో టెస్ట్‌ను మళ్లీ తీసుకురావాలని భారత బోర్డు సిద్ధమైందని సమాచారం.ఫిట్‌నెస్ తప్పనిసరి!ఆటగాళ్ల ఫిట్‌నెస్ విషయంలో ఇక మీదట గందరగోళం ఉండొద్దని, ఫిట్‌గా ఉన్నవాళ్లే జట్టులో ఉండాలని బోర్డు పెద్దలు భావిస్తున్నారట. సిరీస్‌కు ముందు స్క్వాడ్స్ ప్రకటించే టైమ్‌లో ప్లేయర్ల ఫిట్‌నెస్‌ను కొలిచేందుకు యోయో టెస్ట్ నిర్వహించాలని మెడికల్ టీమ్ నుంచి సూచనలు కూడా అందాయని వినిపిస్తోంది. ఫిట్‌నెస్ అంశాన్ని కొందరు ఆటగాళ్లు తేలిగ్గా తీసుకోవడం కూడా యోయో టెస్ట్‌ను మళ్లీ తీసుకురావడానికి ఒక కారణమని సమాచారం. దీంతో ఇన్నాళ్లూ ఫిట్‌నెస్‌ను లైట్ తీసుకుంటున్న ప్లేయర్ల వెన్నులో వణుకు పుడుతోందని.. ఇక దబిడిదిబిడేనని సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.



# ఎంతో గర్విస్తున్నా.. నా లైఫ్‌లో ఎప్పటికీ మర్చిపోలేను: రోహిత్

రోహిత్ శర్మ.. దశాబ్దంన్నర కాలం నుంచి టీమిండియాకు ఆడుతున్న ప్లేయర్. ఒక బ్యాటర్‌గా, కెప్టెన్‌గా జట్టుకు విశిష్ట సేవలు అందిస్తున్నాడు. లిమిటెడ్ ఓవర్స్ క్రికెట్‌లో తోపు బ్యాటర్‌గా పేరు సంపాదించాడు. అయితే ఓవర్‌నైట్ హిట్‌మ్యాన్ ఈ స్థాయికి చేరుకోలేదు. దీని వెనుక ఏళ్ల శ్రమ, కష్టం, అంకితభావం ఉన్నాయి. ముంబై గల్లీల్లో క్రికెట్ ఆడే స్థాయి నుంచి టీమిండియా కెప్టెన్ రేంజ్‌కు చేరుకున్నాడు రోహిత్. ఇందులో అతడి స్వయంకృషితో పాటు ముంబై క్రికెట్ అసోసియేషన్ సపోర్ట్ ఉంది. అక్కడి వాంఖడే స్టేడియంతో అతడికి ఎన్నో మధుర జ్ఞాపకాలు ఉన్నాయి. అందుకే ఆ స్టేడియం తనకు ఎంతో స్పెషల్ అని అంటున్నాడు హిట్‌మ్యాన్. ఆ జర్నీ అద్భుతం!జనవరి 19వ తేదీన వాంఖడే స్టేడియం 50వ వార్షికోత్సవ సంబురాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రోహిత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'అందరికీ హాలో. జనవరి 19తో వాంఖడేకు 50 ఏళ్లు నిండుతాయి. ఇది ముంబైకర్లు అందరికీ ఎంతో గర్వపడే విషయం. ముంబై క్రికెట్‌తో ముడిపడి ఉన్నవారికి ఇది ప్రౌడ్ మూమెంట్. ముఖ్యంగా నాకు ఈ గ్రౌండ్‌తో ప్రత్యేక అనుబంధం ఉందని చెప్పాలి. ఇక్కడ నాకు మర్చిపోలేని ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయి. ఏజ్ గ్రూప్ క్రికెట్ నుంచి ఇప్పటిదాకా ఈ మైదానంతో నా ప్రయాణం అద్భుతం. నేను ఆడే తొలి రోజుల్లో పాత గ్రౌండ్ ఉండేది. ప్రస్తుత మైదానం భారత క్రికెట్‌కు ఎన్నో మెమరీస్ అందించింది' అని రోహిత్ చెప్పుకొచ్చాడు.స్పెషల్ కనెక్షన్‌టీమిండియాతో పాటు ముంబై ఇండియన్స్‌కు కూడా వాంఖడే స్టేడియంతో స్పెషల్ కనెక్షన్ ఉందన్నాడు రోహిత్. ఈ గ్రౌండ్‌లో మరిన్ని అద్భుత మ్యాచ్‌లు జరగాలని.. అందరికీ మర్చిపోలేని జ్ఞాపకాలు ఇవ్వాలని కోరుకుంటున్నట్లు స్పెషల్ వీడియోలో చెప్పుకొచ్చాడు రోహిత్. కాగా, వాంఖడే 50 ఇయర్స్ సెలబ్రేషన్స్ నేపథ్యంలో అక్కడి స్టాఫ్‌కు ముంబై క్రికెట్ బహుమతులు ప్రకటించింది. ముంబై తరఫున ఆడిన ఆటగాళ్లకు జనవరి 19న జరిగే వేడుకల్లో సన్మానం చేయడంతో పాటు నగదు తెలుస్తోంది.




# టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా సితాన్షు కొటక్..? అధికారిక ప్రకటనే మిగిలింది..!


ఇంగ్లాండ్‌తో జరిగే పరిమితి ఓవర్ల సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా సౌరాష్ట్ర మాజీ బ్యాట్స్‌మెన్ సితాన్షు కొటక్ నియామకం దాదాపు ఖరారైంది. ప్రస్తుతం ఆయన ఇండియా-ఏ జట్టు హెడ్‌కోచ్‌గా ఉన్నారు. ఆయన పర్యవేక్షణలోనే ఇండియా-ఏ జట్టును గతేడాది నవంబర్‌లో పర్యటించింది. రాహుల్ ద్రవిడ్ అందుబాటులో లేకపోవడంతో ఆగస్టులో 2023లో ఐర్లాండ్‌లో పర్యటించిన భారత జట్టుకు హెడ్‌కోచ్‌గా వ్యవహరించారు. భారత జట్టు త్వరలోనే కీలకమైన సిరీస్‌లను ఆడనున్నది. ఈ నేపథ్యంలో సితాన్షు కొటక్‌ను కోచ్‌గా నియమించాలని బీసీసీఐ నిర్ణయినికి వచ్చినట్లు తెస్తున్నది. వాస్తవానికి న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌లలో భారత జట్టును ఓటమి పాలైంది.ఆయా సిరీస్‌లలో భారత బ్యాట్స్‌మెన్స్ బ్యాటింగ్స్‌లో విఫలమయ్యారు. 52 సంవత్సరాల సితాన్షు కొటక్ చాలాకాలం పాటు నేషనల్ క్రికెట్ అకాడమీలో బ్యాటింగ్ కోచ్‌గా ఉన్నారు. సీనియర్ జట్టుతో పాటు ఏ జట్లతో ఆయన విదేశీ పర్యటనలకు వెళ్లారు. ప్రస్తుత అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్‌పై పనితీరుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా బీసీసీఐకి చెందిన ఓ సీనియర్ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం ఆటగాళ్లకు అభిషేక్ నాయర్ నుంచి ఎలాంటి సహాయం అందడం లేదని తెలుస్తుందని.. సితాన్షు చాలాకాలంగా బ్యాటింగ్ కోచ్‌గా ఉన్నారని.. ఆయనపై ఆటగాళ్లకు నమ్మకం ఉందని పేర్కొన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత బ్యాట్స్‌మెన్ లోపాలు బయటపడ్డాయి. విరాట్ కోహ్లీ ఆఫ్ స్టంప్ వెలుపల వెళ్లే బంతులను వెంటాడి వికెట్‌ను సమర్పించుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈ లోపాలను సరిచేసేందుకు ఓ బ్యాటింగ్ కోచ్ అవసరమని బీసీసీఐ భావించినట్లు తెస్తున్నది.ఈ నెల 22 నుంచి ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌జనవరి 22 నుంచి భారత జట్టు ఇంగ్లాండ్‌తో ఐదు మ్యాచుల టీ20 సిరీస్, మూడు వన్డేల సిరీస్ ఆడనున్నది. ఈ సిరీస్‌కు ముందు టీమిండియాకు కొత్త బ్యాటింగ్ కోచ్‌ను నియమించనున్నది. దాంతో భారత ఆటగాళ్ల ప్రదర్శన మెరుగుపడుతుందని భావిస్తున్నట్లుగా భావిస్తున్నారు. ఆ తర్వాత టీమిండియా చాంపియన్స్ ట్రోఫీ కోసం దుబాయికి వెళ్తుంది. ఈ ఐసీసీ ఈవెంట్ ఫిబ్రవరి 19 నుంచి మొదలుకానున్నది. ఇటీవల బీసీసీఐ బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో ఓటమి సందర్భంగా గతవారం సమీక్ష సమావేశం నిర్వహించింది. ఈ భేటీకి హాజరైన కెప్టెన్ రోహిత్ శర్మ.. జట్టుకు బ్యాటింగ్ కోచ్‌ను నియమించాలని కోరినట్లు సమాచారం.



# లగ్జరీ బంగ్లా కొన్న కోహ్లీ-అనుష్క.. కొత్త ఇంటికి అన్ని కోట్లా..

టీమిండియా సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సంపాదన ఏ రేంజ్‌లో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అటు టీమిండియాకు, ఇటు ఐపీఎల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు ఆడుతూ బాగానే వెనకేసుకున్నాడు కోహ్లీ. అడ్వర్టయిజ్‌మెంట్స్‌లో నటిస్తూ కోట్లు గడిస్తున్నాడు. అదే సమయంలో రెస్టారెంట్స్, క్లోత్ బిజినెస్ ద్వారా తన సంపాదనను మరింత పెంచుకుంటున్నాడు. అలాంటి విరాట్ కొత్తగా మరో ఇల్లును కొన్నాడు. దాని ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరి.. కొత్తింటి కోసం కింగ్ ఎంత ఖర్చు చేశాడు? అది ఎక్కడ ఉంది? అనేది ఇప్పుడు చూద్దాం..అంత ఖర్చా?మహారాష్ట్రలోని అలీబాగ్‌లో లగ్జరీ బంగ్లాను కొన్నారు కోహ్లీ-అనుష్క దంపతులు. 2 వేల స్క్వేర్ ఫీట్ విల్లాను 2023లోనే కొనుగోలు చేశారు విరుష్క. స్టాంప్ డ్యూటీతో కలిపి ఈ ఇంటి కోసం రూ.6 కోట్ల 36 లక్షలు ఖర్చు చేశారని తెలుస్తోంది. ఆ బంగ్లాను తమ టేస్ట్‌కు తగ్గట్లు రెనోవేట్ చేయించారట. ఇంటీరియర్స్, స్విమ్మింగ్ పూల్, జిమ్ లాంటివి తమ అభిరుచికి తగ్గట్లు ఉండేలా చూసుకున్నారట.





న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నేను అందుకే సినిమాలు చేయట్లేదు

## : బ్రహ్మానందం



కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మ ఆనందం'. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఆర్వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను స్వధర్మ్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం.

అయితే ఈ సినిమా వేడుకలో పాల్గొన్న బ్రహ్మి మాట్లాడుతూ.. తాను సినిమాలు చేయడం లేదని ఈ మధ్య కొందరూ అంటున్నారు. అలాగే బ్రహ్మి బాగానే చేస్తున్నాడు కానీ ఇంతకుముందు చేసినట్లు చేయట్లేదు అని కామెంట్లు కూడా వినిపించాయి. అయితే దీనికి కారణం నా వయసు. మన వయసును మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఎందుకంటే ఇంతకుముందు చేసినట్లు ఇప్పుడు చేయాలంటే కుదరదు. ఇంతకుముందు చాలా యాక్టివ్గా చేసేవాడిని కానీ ఇప్పుడు అలా లేదు. అందుకే సినిమాలు తగ్గించాను.

# సైఫ్ అలీ ఖాన్ ఇంటిని పరిశీలించిన ఎన్ కౌంటర్ స్పెషలిస్ట్



బాలీవుడ్ నటుడు.. పటౌడి వంశ వారసుడు సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన విషయం తెలిసిందే. అతడిపై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన లీలావతి దవాఖానకు తరలించారు. గాయలతో ఉన్న సైఫ్కి వైద్యులు సర్జరీ చేయగా.. విజయవంతగా పూర్తయినట్లు తెలిసింది. దీంతో సైఫ్ ప్రమాదం నుంచి బయటపడినట్లు ఆసుపత్రి సిబ్బంది వెల్లడించింది. సైఫ్ అలీ ఖాన్ ఇంట్లోకి ప్రవేశించడానికి దొంగలు ఫైర్ ఎస్కేప్ నిచ్చెనను ఉపయోగించారు. ఇది దోపిడీ ప్రయత్నం అని అనిపిస్తుంది. మేము దొంగలను అరెస్ట్ చేయడానికి పనిచేస్తున్నాం. ఈ కేసుపై 10 డిటెక్షన్ టీమ్లు పనిచేస్తున్నాయి. అంటూ పోలీసులు ఇప్పటికే వెల్లడించిన విషయం తెలిసిందే. తాజాగా.. ఈ ఘటనపై దర్యాప్తు చేసే బాధ్యతను క్రైం బ్రాంచ్లోని ప్రముఖ అధికారి, ఎన్కౌంటర్ స్పెషలిస్ట్ దయా నాయక్కు అప్పగించింది ప్రభుత్వం. దీంతో బాంద్రాలోని సైఫ్ అలీఖాన్ ఇంటిని క్రైమ్ బ్రాంచ్ అధికారులు దయా నాయక్ బృందం కలిసి పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రత ఉన్న ఇంట్లోకి దొంగ ఎలా చొరబడ్డాడు? అనే అంశంతో పాటు సైఫ్పై దాడి చేసిన అనంతరం ఎలా తప్పించుకున్నాడు అనే కోణంలో దయా నాయక్ బృందం విచారణ జరుపబోతుంది. దయా నాయక్ విషయానికి వస్తే.. క్రైం బ్రాంచ్లో పేరున్న అధికారుల్లో దయా ఒకరు. ముంబై అండర్ వరల్డ్ ను పేరుంది.

## సైఫ్పై దాడి ఘటనకు ముందు.. ఫ్రెండ్స్తో కరీనా కపూర్ పార్టీ

బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన విషయం తెలిసిందే. అతడిపై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్పై దాడి చేశాడు. ఈ దాడిలో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో సైఫ్కు వైద్యులు శస్త్రచికిత్స చేశారు. మరోవైపు నిందితుడి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. కాగా, దాడి ఘటనకు ముందు సైఫ్ అలీఖాన్ భార్య, బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ తన ఫ్రెండ్స్తో పార్టీ చేసుకున్నట్లు తెలిసింది. తన సోదరి కరిష్మా కపూర్, స్టార్ నటి సోనమ్ కపూర్, రియా కపూర్లతో కలిసి డిన్నర్ డేట్ను ఎంజాయ్ చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోను కరీనా కపూర్ తన ఇన్స్టా స్టోరీస్లో షేర్ చేసింది. ఈ ఫొటోకు 'గర్ల్స్ నైట్' అంటూ క్యాప్షన్



ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్గా మారింది. 'సైఫ్ అలీఖాన్కు శస్త్రచికిత్స పూర్తైంది. ప్రమాదం నుంచి బయటపడ్డారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నారు. కుటుంబ సభ్యులంతా క్షేమంగా ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు' అని నటుడి టీమ్ ప్రకటించింది. అదేవిధంగా లీలావతి ఆసుపత్రిలోని డాక్టర్ నీరజ్ ఉత్తమని, డాక్టర్ నితిన్ డాంగే, డాక్టర్ లీనా జైన్, ఇతర బృందానికి కృతజ్ఞతలు తెలియజేసింది. సైఫ్ అలీఖాన్పై దాడి..బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన విషయం తెలిసిందే. అతడిపై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన లీలావతి దవాఖానకు తరలించారు. సైఫ్ అలీఖాన్కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని, ఈ క్రమంలోనే సైఫ్పై దాడి వెల్లడించారు.

# లోకేష్ కనగరాజ్తో ఆమీర్ ఖాన్ సూపర్ హీరో మూవీ.?



బాలీవుడ్ ఖాన్లంతా మళ్లీ సౌత్ బాట పడుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే షారుఖ్ ఖాన్ అట్లీతో కలిసి జవాన్తో బ్లాక్ బస్టర్ అందుకోగా.. కండలవీరుడు సల్మాన్ ఖాన్ మురుగుదాస్తో కలిసి సికిందర్ అనే మూవీ చేస్తున్నాడు. అయితే ఈ లిస్ట్లోకి మరో ఖాన్ రాబోతున్నట్లు తెలుస్తుంది. బాలీవుడ్ మిస్టర్ ఫర్ఫెక్ట్ ఆమీర్ ఖాన్ మళ్లీ సౌత్ దర్శకుడితో చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంతకీ ఆ దర్శకుడు ఎవరో కాదు. ఖైదీ, విక్రమ్, మాస్టర్, లియో లాంటి బ్లాక్ బస్టర్లు అందుకున్న తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్.

ఆమీర్ ఖాన్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ లోకేష్ కనగరాజ్తో చేయబోతున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ కన్ఫర్మ్ అయినట్లు తెలుస్తుంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్కి సంబంధించిన అధికారిక ప్రకటనతో పాటు మిగతా వివరాలను చిత్రబృందం వెల్లడించనున్నట్లు సమాచారం. మరోవైపు ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్తో కలిసి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ నిర్మించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ ప్రాజెక్ట్కి మాయావి అనే టైటిల్ అనుకుంటుండగా ఇందులో అమీర్ సూపర్ హీరో పాత్రలో నటించనున్నట్లు టాక్. ఈ చిత్రాన్ని 2027 క్రిస్మస్కి సుకురాబోతున్నారు. ఇక ఆమీర్ ఖాన్ ప్రస్తుతం తారే జమీన్ పర్ సినిమాకు సీక్వెల్గా వస్తున్నా సితారే జమీన్ పర్ అనే సినిమాలో నటిస్తుండగా.. లోకేష్ కనగరాజ్ రజినికాంత్తో కలిసి కూలీ ఉన్నాడు.

# అజిత్ 'విడాముయర్చి' తెలుగు టైటిల్ ఇదే.!





తమిళ అగ్ర నటుడు అజిత్ ప్రస్తుతం కార్ రేసింగ్ పోటీల్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రీసెంట్గా దుబాయ్లో జరిగిన కార్ రేసింగ్ పోటీల్లో మూడో స్థానంలో నిలిచి సత్తాచాటింది అజిత్ రేసింగ్ జట్టు. దీంతో నటుడిగానే కాకుండా రేసర్గా రాణించిన అజిత్పై ప్రశంసలు కురిపించారు ప్రముఖులు. ఇదిలావుంటే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'విడాముయర్చి' ఏకే 62గా వస్తున్న ఈ సినిమాకు మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. అయితే ఈ సినిమాను తెలుగులో పట్టుదల పేరుతో విడుదల చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్ని విడుదల చేశారు. మరోవైపు ఈ సినిమా ట్రైలర్ని నేడు 6.40 నిమిషాలకి జెమిని టీవీ వేదికగా లాంఛ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఎంత వాడు గాని తర్వాత అజిత్- త్రిష కాంబినేషన్లో ఈ సినిమా రానుండటంతో మూవీ భారీ అంచనాలు ఉన్నాయి.

# ముంబై సేఫ్గా లేదనడం కరెక్ట్ కాదు : సీఎం దేవేంద్ర ఫడణవీస్



బాలీవుడ్ నటుడు.. పటౌడి వంశ వారసుడు సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన విషయం తెలిసిందే. అతడిపై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన లీలావతి దవాఖానకు తరలించారు. గాయలతో ఉన్న సైఫ్కి వైద్యులు సర్జరీ చేయగా.. విజయవంతగా పూర్తయినట్లు తెలిసింది. దీంతో సైఫ్ ప్రమాదం నుంచి బయటపడినట్లు ఆసుపత్రి సిబ్బంది వెల్లడించింది. అయితే సైఫ్ అలీఖాన్పై దాడి జరిగిన అనంతరం ముంబై సురక్షితం కాదనే ట్రెండ్ మొదలైంది. ఇప్పటికే ముంబైలో మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీని కాల్చి చంపిన లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ అనంతరం కండల వీరుడు సల్మాన్ ఖాన్ చంపేస్తామంటూ వార్నింగ్ ఇచ్చింది. ఇప్పుడు తాజాగా సైఫ్ అలీఖాన్పై కూడా దాడి జరగడంతో సెలబ్రిటీలకే రక్షణ లేకపోతే ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏంటి అని అటు సినీ ప్రముఖులతో పాటు కొందరు ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు.

# వెన్నెల కిషోర్ నా వారసత్వాన్ని కొనసాగిస్తాడు : బ్రహ్మానందం



బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మ ఆనందం'. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఆర్వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను స్వధర్మ్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం. నేడు ఈ సినిమా నుంచి టీజర్ను విడుదల చేశారు మేకర్స్. అయితే ఈ టీజర్ వేడుకలో బ్రహ్మి మాట్లాడుతూ.. ఈ మధ్య మొహం చూడగానే నవ్వు తెప్పించే వారిలో వెన్నెల కిషోర్ ఉన్నాడు. వెన్నెల కిషోర్ తెరపై కనిపిస్తే చాలు ఆటోమేటిక్గా నవ్వు వస్తుంది. నా వారసత్వాన్ని కొనసాగించే వారిలలో వెన్నెల కిషోర్ ఒక్కడు. అంతా సరదాగా నటిస్తాడు కిషోర్ అంటూ బ్రహ్మి చెప్పుకోచ్చాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861